పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 304 | పేజీలు - 08 | వెల - 05/- | శనివారం 31-10-2026

కన్నడిగులకే ఉద్యోగాలు..

కర్ణాటకలో ఐటీ కంపెనీలపై ఒత్తిడికి కరవే పిలుపు

- ఐటీ, బీటీ కంపెనీలలో కన్నడిగులకు ఉద్యోగాల కోసం ఉద్యమం
- నవంబర్ 1 నుంచి నెల రోజుల పాటు కరవే ఆందోళన
- స్థానిక నియామకాలపై కంపెనీల నుంచి వివరాల సేకరణ
- కన్నడిగులకు అన్యాయం చేస్తే చర్యలు తప్పవన్న సీఎం శివకుమార్

2

ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

● బద్రీనాథ్ నుంచి తిరుగుపయనమైన ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ వద్ద క్రాష్ ● హెలికాప్టర్‌లో ఆరుగురు ప్రయాణికులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రం బద్రీనాథ్ ధామ్ నుంచి తిరుగుపయనమైన ఓ ప్రైవేట్ హెలికాప్టర్, జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో

2

తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం: సీఎం భరోసా

- పశ్చిమగోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- 15 వేల విద్యుత్ స్తంభాలు కూలాయని, సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తుపాను నష్టం ప్రాథమికంగా రూ. 4,600 కోట్లుగా అంచనా
- బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడదల

‘అర్నబ్’ తుపాను సృష్టించిన బీభత్సం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. నీట మునిగిన పంటలతో కన్నీరు పెడుతున్న రైతులు, తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న కొబ్బరి రైతులు, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి,

వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పర్యటనలో భాగంగా, రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.

పంటల బీమాతోనే రైతుకు ధీమా

నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

మిగతా 2లో

తెలంగాణకు హైస్పీడ్ రైళ్లు..

పనులు వేగవంతం చేయండి!

- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మూడు హైస్పీడ్ రైలు మార్గాలపై రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదం కోరిన ముఖ్యమంత్రి
- వికారాబాద్--కృష్ణా కొత్త రైల్వే లైన్‌కు తక్షణ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి
- రీజినల్ రింగ్ రైలుకు మార్గం సిద్ధం చేయాలని కేంద్రానికి ప్రతిపాదన

ఢిల్లీ: తెలంగాణలో ప్రతిపాదించిన హైస్పీడ్ రైలు మార్గాల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఢిల్లీలోని రైల్ భవన్‌లో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రానికి అవసరమైన కీలక రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. **మూడు హైస్పీడ్ కారిడార్లపై ప్రతిపాదనలు** :హైదరాబాద్--పుణె, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--చెన్నై హైస్పీడ్ రైలు

మిగతాది 2లో

తీర ప్రాంత మత్స్యకారుల

సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి

- దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్ర స్థాయి పర్యటన
- ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి
- మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా



తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. తుపానులు వచ్చిన ప్రతిసారీ తాత్కాలిక చర్యలు చేపట్టడం కాకుండా, తీర ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేట పడవలకు బీమా సౌకర్యం కల్పించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి, తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో పర్యటించి,

మిగతాది 2లో

2

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- విపక్షాల ‘మాక్ పార్లమెంట్’ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని

క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణం..

క్రీడా స్ఫూర్తి ముఖ్యం

గెలుపు భవిష్యత్తుకు మరింత ఉత్సాహాన్నిస్తుంది..

ఓటమి రేపటి విజయానికి బాటలు వేస్తుంది. క్రీడాకారులు ఈ విషయాన్ని గమనించి, మరింత పట్టుదలతో ముందుకు సాగాలి.

సత్తుపల్లిలో ఖమ్మం డిస్ట్రిక్ట్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న 72వ రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాను. తొలుత ఖమ్మం–రంగారెడ్డి జట్ల మధ్య జరిగిన సెమీఫైనల్ పోటీలను, ఆ తర్వాత రంగారెడ్డి, నల్లగొండ జిల్లా జట్ల మధ్య హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను స్వయంగా వీక్షించడం జరిగింది. అనంతరం ఫైనల్ పోటీలో గెలిచి మొదటి స్థానంలో నిలిచిన నల్లగొండ జట్టుకు, రెండవ స్థానంలో నిలిచిన రంగారెడ్డి జట్టుకు, మూడవ స్థానంలో నిలిచిన ఖమ్మం జిల్లా జట్టుకు ట్రోఫీలను అందజేసి మహిళా క్రీడాకారిణులను అభినందించడం జరిగింది.

మిగతాది 2లో

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు ముగిసిన ప్రచారం..

ఎల్లుండే పోలింగ్

2

- ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు
- నవంబర్ 1న పోలింగ్, 3వ తేదీన ఓట్ల లెక్కింపు
- పోలింగ్‌కు ముందే 17 పురపాలక ఛైర్మన్ పదవులు కూటమి కైవసం
- పోలింగ్ కోసం 36 వేల మందికి పైగా పోలీసులతో భారీ బందోబస్తు
- సమస్యాత్మక కేంద్రాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు జరుగుతున్న

సీఎం పర్యవేక్షణతో పెను నష్టం తప్పింది

- అర్నబ్ తుపాను నష్టంపై అమలాపురంలో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఈ రాత్రికే 100 శాతం విద్యుత్ పునరుద్ధరించాలని లక్ష్యం
- తుపానుకు సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు, 36 సబ్‌స్టేషన్లు ధ్వంసం

అర్నబ్ తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దే పనులను ప్రభుత్వం ముమ్మరం చేసింది. మున్సిపాలిటీల పరిధిలో ఈ రాత్రిలోగా 100 శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు

మిగతాది 2లో

తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు భరోసా

అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు.

"ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. కానీ, నష్టం జరిగినప్పుడు బీమా ఉంటే రైతుకు ఆర్థికంగా భరోసా ఉంటుంది. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా బీమా పరిహారం రైతుకు అండగా నిలుస్తుంది" అని వివరించారు.

పంట కాలువల్లో పూడిక కారణంగా నీటి ప్రవాహం సరిగా లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సీఎం దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించారు. గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారిస్తే, పంటలకు మంచి డిమాండ్ వస్తుందని, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

నేలకొరిగిన 15 వేల విద్యుత్ స్తంభాలు

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, ఇది విద్యుత్ సరఫరాకు పెను సవాలుగా మారిందని సీఎం తెలిపారు. "రేపు సాయంత్రానికల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. తొలుత గృహ అవసరాలకు, ఆ తర్వాత వ్యవసాయానికి విద్యుత్ అందిస్తాం" అని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణ నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పించి పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించి వారిలో స్ఫూర్తి నింపారు. విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు కూలిపోయాయని, వాటిని తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడిందని, వాటిని కూడా త్వరగా పునరుద్ధరిస్తామని తెలిపారు.

షెల్టర్లలో బాధితులకు భరోసా.. మత్స్యకారులకు హామీ

అనంతరం మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని (షెల్టర్) ముఖ్యమంత్రి సందర్శించారు. గత నాలుగు రోజులుగా అక్కడే ఆశ్రయం పొందుతున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులతో మాట్లాడారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపామని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని బాధితులు సీఎంకు వివరించారు.

దీనిపై స్పందించిన చంద్రబాబు, "ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. మీ ప్రాణాలకు మాది భరోసా" అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వశిష్ట గోదావరి ముఖద్వారం వద్ద పూడిక సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల వేటకు వెళ్లడం కష్టంగా మారిందని మత్స్యకారులు సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, సముద్ర ముఖద్వారం వద్ద పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్ర బృందం పర్యటన

షెల్టర్ సందర్శన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. 'అర్నబ్' తుపాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించానని, ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు.

"రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశాం. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఏడుగురు మరణించడం బాధాకరం" అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామని తెలిపారు.

తుపాను వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రానికి రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపామని చెప్పారు. పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని, నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసరాలు, రైతులకు నిధులు

తుపాను కష్టకాలంలోనూ రైతులకు అండగా నిలుస్తూ, పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేశామని సీఎం ప్రకటించారు. తుపాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని, తుపాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాధితులకు ఆయన స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి

మత్స్యకార గ్రామాల్లో పర్యటించి, వారి సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తానని తెలిపారు. అర్నబ్ తుపాను ప్రభావం, సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న సాయం తదితర అంశాలపై కాకినాడ జిల్లా యంత్రాంగం, తీర ప్రాంత గ్రామాల ప్రజలతో క్యాంపు కార్యాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, తీర ప్రాంత గ్రామాలకు చెందిన మత్స్యకారులతో తుపాను కారణంగా జరిగిన నష్టం, సహాయక చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సహాయక చర్యలను సమీక్షించి, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ముఖ్యంగా ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడకి సంబంధించి డిజైన్ రూపకల్పన, డీపీఆర్ తదితర పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కోనపాపపేట వరకు రక్షణ గోడ పొడిగింపు అంశంపై గతంలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సంస్థకు చేసిన ప్రతిపాదనలు త్వరితగతిన ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉప్పాడ -- కాకినాడ బీచ్ రోడ్డు పునరుద్ధరణకు తక్షణ చర్యలు

ఉప్పాడ -- కాకినాడ బీచ్ రోడ్డు తుపాను అలల తాకిడికి పూర్తిగా దెబ్బ తిన్న నేపథ్యంలో తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీర ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సత్వర ఉపశమనం

కాకినాడ జిల్లావ్యాప్తంగా 92 తీర ప్రాంత ఆవాసాల నుంచి 10 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, 102 పునరావాస కేంద్రాల్లో వారందరికీ ఆశ్రయం కల్పించడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. సూరాడపేట, మాయాపట్నం, కొత్తపట్నం, నాయకర్ కాలనీల్లోకి సముద్రపు నీరు చొచ్చుకురావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేసిన వెంటనే స్పందించి, 24 గంటల్లో నీటిని పూర్తిగా తొలగించిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

తుపాను గాలుల కారణంగా పిఠాపురం నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని ఉప ముఖ్యమంత్రివర్యులు తెలిపారు. తుపాను ప్రభావం తగ్గిన వెంటనే విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టినప్పటికీ, భోగాపురం, నరసింగపురం, చిత్రాడ ఎస్సీ కాలనీ, మల్లం, విరవాడ మధ్య విద్యుత్ స్తంభాలు పడిపోయాయని వివరించారు. కొన్ని చోట్ల పునరుద్ధరణ తర్వాత వైర్లు కాలిపోయినట్లు తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ త్వరగా పరిష్కరించి, విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని అధికారులకి స్పష్టం చేశారు.

నష్టం అంచనాలను త్వరగా పూర్తి చేయాలి

తుపాను కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, పంటలు, బోట్లు, వలలు, మగ్గాలకు ఎన్యూమరేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నష్టాలపై సమగ్ర అంచనాలు రూపొందించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని నిర్దేశించారు. రైతులు, మత్స్యకారులతో పాటు తుపాను బాధితులందరికీ న్యాయం జరిగేలా నష్టపరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ముంపునకు గురైన గ్రామాల ప్రజలకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులు, చేనేతలకు 50 కేజీల బియ్యంతోపాటు పప్పు, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార తదితర నిత్యావసర సరుకులను ప్రతి బాధిత కుటుంబానికి అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ చేసే సరుకుల్లో కొరత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి అభినందనలు

విపత్తు సమయంలో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం కృషి చేసిన పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ ఉప ముఖ్యమంత్రి అభినందించారు. సహాయక, రక్షణ చర్యల్లో పాల్గొన్న 45 ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల తక్షణ పునరుద్ధరణకు కృషి చేస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా విభాగం సిబ్బంది సేవలను ప్రశంసించారు. విపత్కర పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేసి ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ శాసన సభ్యులు శ్రీ పంతం నానాజీ, జిల్లా కలెక్టర్ శ్రీ హరేంధిర ప్రసాద్, పంచాయతీరాజ్, ఎస్పీ శ్రీ బిందు మాధవ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ శ్రీ పృథ్వీతేజ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ఇ.ఎన్.సీలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు హైస్పీడ్ రైళ్లు.. పనులు వేగవంతం చేయండి!

హైదరాబాద్--పుణె, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. కొన్ని మార్పులను సూచిస్తూ కేంద్రానికి తిరిగి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

ఈ మూడు కారిడార్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు భూసేకరణ ప్రక్రియను ప్రారంభించలేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైలు మార్గాల అమరికను ఆమోదించిన తర్వాత భూసేకరణ చేపడతామని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

వికారాబాద్--కృష్ణా రైల్వే మార్గానికి విజ్ఞప్తి

వికారాబాద్--కృష్ణా మధ్య 130 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాన్ని వెంటనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. వికారాబాద్ జిల్లా టేకల్‌కోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని సిమెంట్, వస్త్ర పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని కేంద్ర మంత్రికి వివరించారు.

రీజినల్ రింగ్ రైలుకు ప్రతిపాదన

హైదరాబాద్ చుట్టూ సుమారు 360 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) పక్కనే ప్రాంతీయ వలయ రైలుకు కూడా మార్గం ఏర్పాటు చేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ రైల్వే ప్రాజెక్టు ద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

పలు కొత్త రైల్వే మార్గాలకు అనుమతులు కోరిన సీఎం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు రైల్వే అనుసంధానాన్ని పెంచేందుకు పలు కొత్త మార్గాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. వాటిలో: డోర్నకల్--గద్వాల కల్వకుర్తి--మాచర్ల కాచిగూడ--జగ్గయ్యపేట (250 కి.మీ.) పటాన్‌చెరు--ఆదిలాబాద్ (320 కి.మీ.) బోధన్--లాతూర్ (175 కి.మీ.) అక్కన్నపేట బైపాస్ మార్గం (8 కి.మీ.) ఈ మార్గాలకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహబూబాబాద్ సమీపంలో మెగా డిపో

దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న భారీ రైలు పెట్టెల నిర్వహణ, సరుకు రవాణా రైళ్ల నిర్వహణ కేంద్రాన్ని మహబూబాబాద్ సమీపంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 409.1 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు.

మెగా సరుకు రవాణా రైళ్ల నిర్వహణ కేంద్రానికి త్వరగా అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్నవారు

ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, డాక్టర్ మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణం.. క్రీడా స్ఫూర్తి ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా మన రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని తీసుకొస్తోంది. క్రీడాకారులకు నా సహకారం, ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి గారు, పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ గారు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు గారు, టీజీఐడీసీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు గారు, పలువురు ప్రజాప్రతినిధులు, టోర్నీ నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు. అదే వేదికపై ఈ పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేసిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు గారిని అభినందించడం జరిగింది.ద

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు ముగిసిన ప్రచారం.. ఎల్లుండే పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రంతో తెరపడింది. గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన మైకులు, ర్యాలీలు, బహిరంగ సభల సందడి సాయంత్రం 5 గంటలతో ముగిసింది. నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుండగా, నిబంధనల ప్రకారం 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేశారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ముందే అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 17 మున్సిపల్ ఛైర్మన్ పదవులను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. వీటిలో టీడీపీ 15 స్థానాలు గెలుచుకోగా, జనసేన, బీజేపీ చెరొక స్థానంలో గెలుపొందాయి. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలో 6 పట్టణ స్థానిక సంస్థలు అధికార కూటమి ఖాతాలో చేరడం గమనార్హం. ఛైర్మన్ పదవులే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 21 శాతానికి పైగా వార్డులు, 12 శాతానికి పైగా డివిజన్లు ఏకగ్రీవమయ్యాయి. 13 కార్పొరేషన్ల పరిధిలోని 922 డివిజన్లకు గాను 118 డివిజన్లలో పోటీ లేకుండానే కూటమి అభ్యర్థులు గెలుపొందారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, ప్రొద్దుటూరు, కమలాపురం, రాయచోటి వంటి అనేక చోట్ల ఛైర్‌పర్సన్‌తో సహా అన్ని వార్డులూ ఏకగ్రీవం కావడం కూటమి ప్రభావాన్ని స్పష్టం చేస్తోంది. ఇక, నవంబర్ 1న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్ఠమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36,351 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాల్లో డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో నిఘాతో పాటు వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. నవంబర్ 3న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రచారం ముగియడంతో ఇక అందరి దృష్టి నవంబర్ 1న జరిగే పోలింగ్‌పై, ఆ తర్వాత 3న వెలువడనున్న ఫలితాలపైనే నిలిచింది.

సీఎం పర్యవేక్షణతో పెను నష్టం తప్పింది

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాను పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అమలాపురంలోని విద్యుత్ శాఖ ఎస్‌ఈ కార్యాలయంలో ఆయన తుపాను నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్నాబ్ తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ముందునుంచీ నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని చెప్పారు. మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లకుండా ఆపడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. అయితే, విద్యుత్ శాఖకు ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లిందని, జిల్లావ్యాప్తంగా సుమారు 8,000 విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 36 సబ్‌స్టేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. పునరుద్ధరణ పనులకు అవసరమైన సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయని తెలిపారు. గురువారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి... తక్షణమే తెలంగాణ నుంచి 1,000 మంది సిబ్బందిని రప్పించారని చెప్పారు. అలాగే, తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి అక్కడి నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

(మొదటి పేజీ తరువాయి)

జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఆరుగురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్ కూలిపోయిందన్న దురదృష్టకర వార్త అందిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం, విపత్తు నిర్వహణ శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ాణ=ఖీ) బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలు చేపడుతున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పరిస్థితిని తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం వెంటనే ఎయిర్‌లిఫ్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రయాణికులంతా క్షేమంగా తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సీఎం చెప్పారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ట్రాన్స్ భారత్ ఏవియేషన్‌కు చెందిన ఃు-ుజుఃు రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ హెలికాప్టర్, శుక్రవారం మధ్యాహ్నం 1:12 గంటలకు బద్రీనాథ్ నుంచి బయలుదేరింది. జోషిమఠ్‌కు ఎదురుగా ఉన్న హాతీ పహాడ్ వద్ద ఆర్మీ పోస్ట్ సమీపంలో చివరిసారిగా దీనితో సంబంధాలు తెగిపోయాయి. జేపీ డ్యామ్ పైభాగంలో అటవీ ప్రాంతంలో తెల్లటి వస్తువు ఒకటి మండుతూ కనిపించిందని, అది కూలిపోయిన హెలికాప్టరే అయి ఉండవచ్చని చమోలి జిల్లా విపత్తు నిర్వహణ అధికారి నందకిశోర్ జోషి తెలిపారు. కూలిన ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించేందుకు ఇతర హెలికాప్టర్లతో గగనతల పర్యవేక్షణ కూడా నిర్వహిస్తున్నారు. అయితే, ఆ ప్రాంతంలో దట్టమైన మేఘాలు కమ్ముకోవడంతో పాటు వర్షం కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఈ ఘటనపై సమాచారం సేకరిస్తున్నట్లు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మదన్ సింగ్ బిస్త్ తెలిపారు. కాగా, ఈ నెలలోనే ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్ర మార్గాల్లో రెండు హెలికాప్టర్లు అత్యవసరంగా ల్యాండ్ అయిన ఘటనలు జరిగాయి. వాతావరణం అనుకూలించక ఒకటి రుద్రప్రయాగ్‌లో, సాంకేతిక సమస్యతో మరొకటి తెహ్రీలో ల్యాండ్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రయాణికుల పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఒకటవ వార్డులో వైసీపీ అభ్యర్థి తరపున శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని ఒకటవ వార్డు పీవీ నగర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

అభ్యర్థి సోపాల పిల్లి శిరీష, చైర్మన్ అభ్యర్థి దాల్ మిల్ అమీర్ లను మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టి ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేయాలని కోరారు .ఈ సందర్భంగా స్థానికులను కలిసి పార్టీ అభ్యర్థికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ,కూటమి మోసాలను వివరించారు వార్డు సమస్యలు, ప్రజల అవసరాలపై మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

రెండో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి .

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల స్థానిక ఎన్నికల లో భాగంగా రెండు వార్డు

అరుంధతి నగర్ పఠాన్ పేటలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి వైసిపి కౌన్సిలర్ అభ్యర్థి మునయ్య చైర్మన్ అభ్యర్థి దాల్మిల్ అమీర్ ను ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు

నంద్యాలలో మూడు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచిపోయి మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని వారిని నమ్మితే నట్టేట ఉంచేస్తారని ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి ప్రజలను కోరారు.

22వ వార్డు పోన్నాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.

మూడు సంవత్సరాల కూటమిలో నంద్యాల అభివృద్ధి శూన్యం.

వైసిపికి ఓటు వేస్తే నంద్యాల అభివృద్ధికి ప్రాధాన్యత.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల స్థానిక మున్సిపల్ ఎన్నికలలో భాగంగా

వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి జె లక్ష్మీదేవి, చైర్మన్ అభ్యర్థి దాల్ మిల్ అమీర్, లను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఒక్క శాశ్వత పని కూడా చేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఓట్ల కోసం మాయమాటలు చెప్పడం తెలుగుదేశం నాయకులకు పరపటిగా మారిందన్నారు నవంబర్ ఒకటో తేదీ జరిగే ఎలక్షన్లలో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు..

పోస్టల్ బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు

దొర్నిపాడు అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోనిప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు వారి ఓటుహక్కువినియోగించుకునేందుకు

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు నంద్యాల జిల్లా డిడిఓ శివారెడ్డి ,ఎంపీడీవో సావిత్రి,లు తెలిపారు, ఈ సందర్భంగవారు మాట్లాడుతూ దొర్నిపాడు మండలంలో ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల విధులకు వెళ్లేవారు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా బాక్సో వారి ఓటును వేసుకోవచ్చని వారు తెలిపారు ప్రభుత్వఉద్యోగులుఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి లు శివప్రసాద్, చంద్రమౌళి,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

కరువులోనూ కనికరించని కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నిప్పులు చెరిగారు.

-రైతుల కన్నీళ్లు శాపమవుతాయి. అధికారం కోసం వెన్నుపోటు పొడిచిన కూటమి నేతలకు తగిన బుద్ధి చెప్పండి.

-సాగునీరు, తాగునీరు లేక రోడ్డెక్కిన అన్నదాతల గోడు పట్టించుకోని సర్కార్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్థానిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, ప్రభుత్వానికి

రైతన్నల సత్తా చాటాలని పిలుపు.

అన్నదాతల కన్నీళ్లతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితులతో, సాగునీరు అందక నేడు రైతన్నలు నానా తంటాలు పడుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని నిప్పులు చెరిగారు. కేవలం ఓట్ల కోసం, అధికార కుర్చీ కోసం మాత్రమే ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వచ్చే నయవంచక నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నేడు అయ్యలూరు, చాబోలు, బిల్లలాపురం, పెద్ద కొట్టాల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి శ్రీదేవి, ఎంపీటీసీ అభ్యర్థులు శివలలిత, చిన్నదుర్గన్న, ముల్లా రషీద్, జయలక్ష్మి, దేవేంద్ర గౌడ్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో శిల్పా రవిరెడ్డి తీవ్ర భావోద్వేగంతో ప్రసంగించారు.

"పంటలు పండక, తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకక రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే.. కూటమి నేతలు ఏ బిల్డింగుల్లో దాక్కున్నారు?" అని ప్రశ్నించారు. కరువు మండలమని ప్రకటించి చేతులు దులుపుకున్నారే తప్ప, ఒక్క రైతుకైనా ఆర్థిక భరోసా కల్పించారా? అని నిలదీశారు. గత రెండు సంవత్సరాలుగా ఎరువులు సకాలంలో అందక, కేవలం వారి అనుయాయులకే కట్టబెట్టి అన్నదాతల పొట్ట కొట్టారని మండిపడ్డారు.

ఓటుతోనే సమాధానం చెప్పాలి:

"ఎన్నికలు రాగానే దొంగ కన్నీరు కార్చుకుంటూ వచ్చే కూటమి నాయకులను నిలదీసే సమయం ఇదే" అని శిల్పా రవిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, రైతన్నల కళ్లలో ఆనందం చూడాలన్నా అది కేవలం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రైతుల పక్షాన నిలిచే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి, కూటమి ప్రభుత్వానికి ప్రజల సత్తా ఏంటో చూపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణరెడ్డితో పాటు ఎస్ డి పి ఐ నాయకులు వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నంద్యాల ప్రశాంతతను కాపాడండి..

ప్రజా స్థలాలను రక్షించండి.

-పార్కులు, క్రీడా మైదానాలు, మార్కెట్ యార్డు, ఆర్ ఏ ఆర్ ఎస్ భూములు ప్రజలకే చెందాలి.

-మాటలు కాదు.. అమలు చేయగల హామీలు కావాలి.

-మున్సిపల్ అభ్యర్థులు తమ వైఖరి స్పష్టం చేయాలి.-బొజ్జా దశరథరామిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నంద్యాల పట్టణ భవిష్యత్తుపై తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులకు నంద్యాల చారిత్రక నేపథ్యం, ప్రస్తుత సమస్యలు, పట్టణ అభివృద్ధికి అవసరమైన అంశాలతో కూడిన బహిరంగ లేఖను శుక్రవారం సమితి కార్యాలయంలో ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా బొజ్జా మాట్లాడుతూ

నవనందుల నిలయంగా, చారిత్రక, సాంస్కృతిక, వ్యవసాయ ప్రాశస్త్యం కలిగిన నంద్యాల కులమతాలకు అతీతంగా ప్రజలు ప్రశాంతంగా జీవించే పట్టణంగా పేరుగాంచిందని గుర్తుచేశారు. అయితే గత రెండు దశాబ్దాల్లో చోటుచేసుకున్న కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యల వల్ల ఈ ప్రత్యేకత, ప్రశాంత వాతావరణం క్రమంగా కోల్పోతున్నామనే ఆందోళన ప్రజల్లో నెలకొందని పేర్కొన్నారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

సమితి ప్రధాన డిమాండ్లు

1.) పార్కులు ప్రజలకే: మహిళలు, చిన్నారులు, వృద్ధులతో సహా అందరూ స్వేచ్ఛగా వినియోగించుకునేలా పార్కులను పరిరక్షించి, అవసరమైన సౌకర్యాలతో అభివృద్ధి చేయాలి. వాటిని వ్యక్తిగత ఆదాయ వనరులుగా మార్చడం, పరిమిత వర్గాల కార్యకలాపాలకే ఉపయోగించడం తగదు.

2.) క్రీడా మైదానాల పరిరక్షణ: యువత శారీరక

వికాసానికి తోడ్పడాల్సిన మైదానాలు ఇతర నిర్మాణాలతో కుంచించుకుపోకుండా చూడాలి. మున్సిపల్ పాఠశాలల ఆటస్థలాలను కాపాడాలి. క్రీడా కేంద్రాల కోసం కేటాయించిన స్థలాలను వాణిజ్య అవసరాలకు మళ్లించకూడదు.

3.) శాంతిభద్రతలు, ఆస్తుల రక్షణ:

భూకబ్జాలు, ఆస్తుల ఆక్రమణలు, బెదిరింపులు, అరాచక చర్యలను కఠినంగా అరికట్టి, బాధితులకు న్యాయం జరిగేలా పారదర్శక పాలన అందించాలి.

4.) మౌలిక సదుపాయాల మెరుగుదల:

గతంలో నిర్ణయించినట్టుగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. టిడ్కో, అమృత్ వంటి పథకాల ద్వారా మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. విస్తరిస్తున్న ప్రతి ప్రాంతానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి. దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించాలి. దోమల బెడద, వీధికుక్కల సమస్యలను శాస్త్రీయంగా, మానవీయంగా పరిష్కరించాలి. పారిశుధ్యం, వీధి దీపాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

5.) మార్కెట్ యార్డు, =ూ=ా పరిరక్షణ:

రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే మార్కెట్ యార్డు, సుమారు 125 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఆర్ ఏ ఆర్ ఎస్) భూములు, ఆస్తులు ప్రజా ప్రయోజనాలకే ఉపయోగపడాలి. రాజకీయ పార్టీలు, నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాటిని దుర్వినియోగం చేయకుండా గత వివాదాల నుంచి పాఠాలు నేర్చుకుని చర్యలు తీసుకోవాలి.

6.) ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యం:

పార్కులు, క్రీడా మైదానాలు, మార్కెట్ యార్డులు, పార్కింగ్ స్థలాలు, టౌన్ హాల్ వంటి ప్రజా స్థలాలను ఏ ప్రయోజనం కోసం కేటాయించారో అదే ప్రయోజనం కోసం వినియోగించాలి. ప్రజా ఆస్తుల పరిరక్షణ, పారదర్శక నిర్ణయాలు, జవాబుదారీతనం మున్సిపల్ పాలనలో ప్రధాన సూత్రాలుగా ఉండాలి.

7.) ట్రాఫిక్ సమస్యకు బైపాస్ రహదారి:

గతంలో ప్రతిపాదించిన విధంగా పట్టణం చుట్టూ బైపాస్ రహదారి నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి. భూసేకరణ, నిధుల సమీకరణ, నిర్మాణ పనులను పారదర్శకంగా, కాలపరిమితితో చేపట్టాలి.

నంద్యాల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న పార్టీలు, అభ్యర్థులు పై అంశాలపై తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించి తమ కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందుంచాలని బొజ్జా కోరారు. మాటలకే పరిమితం కాకుండా.. అమలు చేయగల స్పష్టమైన హామీలు ఇచ్చి, వాటి అమలుకు జవాబుదారీతనాన్ని ప్రకటించే అభ్యర్థులకే ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

నంద్యాల చారిత్రక ప్రాశస్త్యాన్ని కాపాడుకుందాం..!

ప్రజా స్థలాలను పరిరక్షించుకుందాం..!!

ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన, ప్రజానుకూల నంద్యాల కోసం బాధ్యతాయుతమైన పాలనను కోరుకుందాం..!!

ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ఇచ్చిన హామీలను పరిశీలించండి. ప్రజా ప్రయోజనాలకు కట్టుబడి ఉండే అభ్యర్థులను ఎన్నుకోండి. నంద్యాల భవిష్యత్తును కాపాడండి అని దశరథరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిని కలిసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె అక్టోబర్ 30,పల్లెవెలుగు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నివాసంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భేటీ డోన్ మున్సిపల్ ఎన్నికలపై కీలకంగా చర్చించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి కోట్ల సుజాతమ్మ గారి ఎన్నికల ప్రచారంపై సమీక్ష కూటమి అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ ఎన్నికల ప్రచారం,

క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎమ్మెల్యేతో సమీక్షించిన మంత్రి డోన్ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి చైర్మన్ అభ్యర్థి కోట్ల సుజాతమ్మ ఘనవిజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

నంద్యాల పట్టణ ప్రగతి కోసం డాక్టర్ బాబన్ ను, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి: మంత్రి ఫరూక్.

-ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయి: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నవంబర్



ఒకటవ తేదీన జరగనున్న పురపాలక ఎన్నికలలో చైర్మన్ పదవికి కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బాబన్ కు మద్దతుగా గురువారం రాత్రి స్థానిక ఫంక్షన్ హాల్ లో నంద్యాల వైద్యుల కుటుంబాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐ.ఎమ్.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఐ.ఎమ్.ఎ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నంద్యాల ఆంజనేయ స్వామి ఆలయం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మహమూద్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం కూటమి తరుపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ ను, 52 వార్డులలో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. తాను నంద్యాల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశానని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నదని,పేదల జీవితాలలో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, తెలుగు దేశం పార్టీ పురపాలక చైర్మన్ అభ్యర్థి డాక్టర్ బాబన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

డాక్టర్ బాబన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని ప్రకటించారు.

మంత్రి ఫరూక్ సహకారంతో పట్టణ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రి ఫరూక్ ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు కూటమి అభ్యర్థులను విజయ పథంలో నడిపిస్తాయని అన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ప్రొద్దుటూరు శాసనసభ పార్టీ పరిశీలకులు ఏవిఆర్ ప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు,ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐ.ఎమ్.ఎ. రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ వైద్యులు కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో హాజరయ్యారు.

గ్రామ నాయకులతో తులసిరెడ్డి మంతనాలు

బండి ఆత్మకూరు పల్లెవెలుగు అక్టోబర్ 30: జడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసి రెడ్డి తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నాయకులతో రాజకీయమంతనాలు జరిపారు. శుక్రవారం

కడమల కాల్వ గ్రామంలోని శివనంది ఆలయంలో తులసి రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న రాజకీయ పెద్దలను పిలిపించుకొని మాట్లాడారు. రాజకీయాలలో 15 సంవత్సరాల పాటు సుదీర్ఘ అనుభవం ఉన్న కావేటి సుబ్బ లక్ష్మయ్య ను కూడా తులసి రెడ్డి పిలిపించుకొని మాట్లాడారు. కొద్ది నెలల క్రితం సుబ్బ లక్ష్మయ్య భార్యావియోగానికి గురి కావడంతో అప్పటినుండి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తులసి రెడ్డి సుబ్బ లక్ష్మయ్యను పిలిపించుకొని మాట్లాడడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. సుబ్బ లక్ష్మయ్య సూచనలను సలహాలను పాటించి, పార్టీ అభివృద్ధి కొరకు అందరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అందరూ సహకరించాలని, రాబోవు రోజులలో గ్రామాల అభివృద్ధి విషయంలో తనవంతు సహకారం అందరికీ ఉంటుందని తులసి రెడ్డి నాయకులకు సూచించారు.

పెద్దదేవలాపురంలో నాయకుల మధ్య సఖ్యత

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలో నాయకుల మధ్య సఖ్యత కుదిరింది. ఈ గ్రామంలో కూటమి ప్రభుత్వంలో భాగంగా భారతీయ జనతా పార్టీకి చెందిన రమణా నాయక్ కు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం లభించింది. ఈ విషయంలో టిడిపి, బిజెపి నాయకుల మధ్య సమన్వయ లోపం ఏర్పడింది. దీనిని గుర్తించిన నాయకులు శు క్రవారం వారి ఇరువురి మధ్య సఖ్యత కుదిరించారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, క్లస్టర్ లింగారెడ్డి, పార్టీ మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, తదితరులు పెద్దదేవలాపురం గ్రామానికి చేరుకొని సమన్వయం కుదిరించారు. రాబోవు ఎన్నికలలో బిజెపి అభ్యర్థికి మద్దతు ఇచ్చి గెలిపించాలని నాయకులు గ్రామంలోని టిడిపి నాయకులకు విజ్ఞప్తి చేశారు.

బండి ఆత్మకూరులో మానసిక ఆరోగ్య దినోత్సవ ముగింపు వేడుకలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 30: బండిఆత్మకూరు లోని కస్తూరీ బా బాలికా

విద్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాన్ని శుక్ర వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఆర్. యశోధ, శ్మోహన్ రెడ్డి , సమగ్ర శిక్ష నంద్యాల జిల్లా జీసీడీఓ టి. జ్యోతి పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ భవాని కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, ఆత్మవిశ్వాసం, ఒత్తిడిని అధిగమించే నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో, కౌన్సిలర్లతో స్వేచ్ఛగా పంచుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ద్వారా విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలు, ఆరోగ్యకరమైన ప్రవర్తన, చదువుపై ఆసక్తిని పెంపొందించవచ్చని పేర్కొన్నారు.

నంద్యాల జిల్లా డీసీఎంహెచ్ కౌన్సిలర్లు విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ, ఆత్మవిశ్వాసం, స్నేహపూర్వక సంబంధాలు మరియు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించారు. అవసరమైన సమయంలో కౌన్సెలింగ్ సేవలను వినియోగించుకోవాలని, ఇతరుల భావాలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మానసిక ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులకు సురక్షితమైన, సహాయకరమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారి సమగ్ర వికాసానికి తోడ్పడవచ్చని కార్యక్రమంలో వివరించారు.

చివరి రోజున ఊపందుకున్న సిపిఐ ప్రచారం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. స్థానిక ఎన్నికలలో మూడవ వార్డు సిపిఐ అభ్యర్థి ఎస్ బాబా

ఫక్రుద్దీన్ కంకి కొడవలి గుర్తు సీరియల్ నెంబర్ 3పై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అర్జించారు. 26వ వార్డు సిపిఐ అభ్యర్థి పాలే సుశీలమ్మ కంకి కొడవలి గుర్తు సీరియల్ నెంబరు రెండు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

52 వ వార్డు సిపిఐ అభ్యర్థి ఎస్ ఈశ్వరమ్మ కంకి కొడవలి గుర్తు సీరియల్ నెంబర్ 2 పై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఈరోజు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు డి శ్రీనివాసులు, పాల్గొని సీపీఐ అభ్యర్థుల కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు .

అభివృద్ధి చేశాం.. ఆదరించి గెలిపించండి..

జడ్పీటీసీ అభ్యర్థి నంద్యాల రవికుమార్..

పాణ్యం అక్టోబర్ 31 పల్లె వెలుగు : మండల కేంద్రంలో శుక్రవారం టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి నంద్యాల రవికుమార్ నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులతో కలిసి

ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులకు అవకాశం కల్పించి, సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఓటర్లను విజ్ఞప్తి చేశారు.మండల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ ఉపాధ్యక్షుడు పాలెం చంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి రంగా రమేష్,రమణమూర్తి లక్ష్మీ నాయక్,ఖాదర్ బాషా,సుభాన్ ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగవరంలో టిడిపి అభ్యర్థి మనీషా ప్రచారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 30: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనీషా

శుక్రవారం సాయంత్రం నుండి ప్రచారం ప్రారంభించారు. మహిళా రిజర్వేషన్లు భాగంగా తమ గ్రామానికి మహిళా అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు అభ్యర్థి ఇంటింటా తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డికి కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ అభ్యర్థి మహిళకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి సింగవరం గ్రామానికి చేరుకొని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని యువకుల వద్ద తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించి పెద్ద మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నబి రసూల్ ,కలాం, సూలా రామసుబ్బయ్య, నారాయణ ,మండ్ల రామసుబ్బయ్య ,నాగభూషి ,ఏసేపు ,చిన్న మల్లికార్జున ,మణికంఠ, దాసరి దేవదాసు, పెద్ద మల్లికార్జున, రంగస్వామి ,నాగేంద్ర ,శేఖర్ ,ధనుంజయుడు తదితరులు పాల్గొన్నారు

వివాహ కార్యక్రమం నకు హాజరు అయిన చల్లా బ్రదర్స్



బనగానపల్లె, అక్టోబర్ 30,పల్లెవెలుగు నంద్యాల జిల్లా అవుకు గ్రామానికి చెందిన శ్రీ బుగ్గ చిన్న సుబ్బన్న (భీముడు) గారి ఆహ్వానం మేరకు ఈ రోజు (30-10-2026) గ్రామంలోని శ్రీ కాశీవిశ్వనాథ స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ఆయన కుమారుడు సురేష్ - శ్రీ చిరుహాసినీ ల వివాహానికి హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వై యస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు అవుకు మాజీ మండలాధ్యక్షులు చల్లా రాజశేఖర్ రెడ్డి , వై యస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు అవుకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి , వై యస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి , వై యస్ ఆర్ సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు .

కూటమితోనే అభివృద్ధి సాధ్యం: మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని జోహరాపురంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం

నిర్వహించారు. కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష, 22వ వార్డు బీజేపీ అభ్యర్థి భువనా రెడ్డి, 23వ వార్డు టీడీపీ అభ్యర్థి ఆనంద్ బాబు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. చైతన్య రథంపై జోహరాపురం అంతటా పర్యటిస్తూ మంత్రి ప్రజలకు అభివాదం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలు నగర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఆ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నగర అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని తెలిపారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. నగరంలో ఎక్కడ చూసినా ప్రజలు కూటమికి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. జోహరాపురంలో స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. 23వ వార్డు టీడీపీ అభ్యర్థి ఆనంద్ బాబు తన దృష్టికి తీసుకొచ్చిన పట్టాల సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు మంత్రి టీజీ భరత్ 58వ వార్డులో జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కిరణ్మయి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి:చైర్మన్

మహానంది, పల్లె వెలుగు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి కోరారు. శుక్రవారం మహానంది

మండలం మసీదుపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు అభ్యర్థించారు. ఎంపీటీసీ ఆవుల వెంకట సుబ్బ లక్ష్మమ్మ , జడ్పిటిసి కిలారి లక్ష్మీదేవి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమకు అండగా నిలవాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించండి

మహానంది, పల్లె వెలుగు ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించాలని కూటమి నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మహానంది మండలం బోయలకుంట్ల మెట్ట,

సినిమా హాల్ సెంటర్ యందు కూటమి అభ్యర్థులైన ఎంపీటీసీ గాజులపల్లె -2 పడకండ్ల శ్రీదేవి, జడ్పిటిసి కిలారి లక్ష్మీదేవిలకు కమలం, సైకిల్ గుర్తులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఓటర్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు బిజెపి రాష్ట్ర సీడ్స్ సెల్ కన్వీనర్ పడకండ్ల నాగేశ్వరరావు, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, బ్రహ్మం, బుజ్జి, కార్యకర్తలు శేఖర్, ఇర్ఫాన్, హుస్సేన్ భాష, వలి, జమాల్, మునాఫ్,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ కార్యక్రమాలకు హాజరయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె అక్టోబర్ 30,పల్లెవెలుగు . బనగానపల్లె నియోజకవర్గం లో పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తదితరులు

నంద్యాల జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటన.

జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాలు, వ్యవసాయ పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందం నవంబర్ 3వ తేదీన నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి నంద్యాల జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలన నిమిత్తం కేంద్ర బృందం పర్యటన పై సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బృందం బ్రాహ్మణ కొట్కూరు ప్రాంతంలో మొక్కజొన్న, కంది పంటలను పరిశీలించి, పంటల ప్రస్తుత పరిస్థితి, వర్షాభావ ప్రభావం, రైతులకు కలిగిన నష్టాలను కేంద్ర బృందం అంచనా వేయనుందనీ అన్నారు. అనంతరం నందికొట్కూరు ప్రాంతంలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించడంతో పాటు స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారని తెలిపారు. అనంతరం, సంబంధిత అధికారులు పాములపాడు మండలంలోని కృష్ణారావుపేట, ఎర్రగుడూరు,

రుద్రవరం గ్రామాల్లో పంట నష్టానికి గురైన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పంటల పరిస్థితిని పరిశీలిస్తారు . అలాగే ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కరువు పరిస్థితులకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను సందర్శిస్తారు.

ఈ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేంద్ర బృందానికి అవసరమైన సమాచారాన్ని సమగ్రంగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులతో కేంద్ర బృందం జరిపే సమావేశాలు, పంటల పరిస్థితి, క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని అన్నారు. కేంద్ర బృందానికి పంటల పరిస్థితి, కరువు తీవ్రత, రైతుల ఇబ్బందులను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

నంద్యాల మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు .

- డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ భద్రతపై సమీక్ష.

-ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

-కర్నూల్ రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల మున్సిపల్

ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు కర్నూల్ రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపీఎస్ నేడు నంద్యాల పట్టణ కేంద్రంలో గల పాలిటెక్నిక్ కళాశాల నందు ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ స్ట్రాంగ్ రూమ్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కర్నూల్ రేంజ్ డి ఐ జి శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 73 పోలింగ్ లొకేషన్లు ఉండగా, వాటికి అనుగుణంగా పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎన్నికలలో మొత్తం 1.99 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.

ఎన్నికలకు ముందు రోజు ఈ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచే ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని, పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎన్నికల విధులను నిర్వహిస్తారని వివరించారు. అదేవిధంగా పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్నికలకు సంబంధించిన సామగ్రి, బ్యాలెట్ బాక్సులను తిరిగి ఈ కేంద్రానికి తీసుకువచ్చి, నిర్దేశించిన విధానంలో సురక్షితంగా డిపాజిట్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

పోలింగ్ అనంతరం ఎన్నికల సామగ్రి భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతకు సంబంధించి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందితో పటిష్టమైన త్రీ లేయర్ కార్డన్ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్‌ల పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, భద్రతా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రిని తరలించే బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. కేంద్రంలోకి ప్రవేశించే వాహనాలకు, బయటకు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ప్రవేశ మార్గాలు (ఎంట్రీ రూట్స్), ప్రత్యేక నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనివల్ల వాహనాల రాకపోకల్లో రద్దీ, గందరగోళం లేకుండా ఎన్నికల సామగ్రి పంపిణీ, మరియు స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డి ఐ జి , ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంలోనూ సమన్వయంతో వ్యవహరించాలని, భద్రతా పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు.

మండగిరి-1 అభివృద్ధే లక్ష్యం..

కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం!

-ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం.. గెలిపిస్తే అభివృద్ధికి పెద్దపీట.

-ఎం.పీ.టి.సీ అభ్యర్థి వెల్లాల రవికిరణ్.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం-1 పరిధిలోని మండగిరి-1లో కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కూటమి తరపున ఎం.పీ.టి.సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెల్లాల రవికిరణ్‌తో కలిసి జనసేన పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి తాహెర్ వలి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రచారం అనంతరం ఎం.పీ.టి.సీ అభ్యర్థి వెల్లాల రవికిరణ్ మాట్లాడుతూ.. మండగిరి-1లో ప్రజలు ప్రధానంగా తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మండగిరి-1 అభివృద్ధి కోసమే నా పోటీ.

గత ఇరవై సంవత్సరాలుగా మండగిరి పంచాయతీ వైఎస్సార్సీపీ నాయకుల ఆధిపత్యంలో కొనసాగుతోందని రవికిరణ్ విమర్శించారు. మండగిరి-2కు చెందిన నాయకులు మండగిరి-1 వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితికి ముగింపు పలికి, మండగిరి-1 అభివృద్ధిని స్థానికులే ముందుండి సాధించాలనే సంకల్పంతో

తాను ఎన్నికల బరిలో నిలిచినట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వ సహకారంతో సమస్యల పరిష్కారం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రవికిరణ్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లప్పన్నల అండదండలు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. వారి సహకారంతో మండగిరి-1లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ మురళి, బాబూరావు, రేవన్, బీజేపీ నాయకులు మధుసూదన శర్మ, లలితమ్మ, మహేష్ నాయక్, నాగేష్‌తో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కర్నూలు నగర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి: మంత్రి టీజీ భరత్

వైసీపీకి మళ్లీ అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదు.. అభివృద్ధికి అడ్డుపడతారు తప్ప చేసేదేమీ లేదు.. మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని బీక్యాంప్‌లో ఉన్న గర్ల్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని సంస్కృతి పార్కులో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి స్థానికులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంతో పాటు కర్నూలు నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నగర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించడంతో పాటు, కూటమి కార్పొరేటర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి చేస్తామని

అభ్యర్థులను కూడా ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని మంత్రి విమర్శించారు. 2024 ఎన్నికల్లోనే ప్రజలు వైసీపీకి కేవలం 11 అసెంబ్లీ స్థానాలను ఇచ్చి తమ తీర్పును స్పష్టంగా చెప్పారన్నారు. అయినప్పటికీ మళ్లీ వైసీపీ నాయకులు చెబుతున్నారని విమర్శించారు. వైసీపీ అభ్యర్థులు గెలిచినా నగరానికి ఒరిగేదేమీ ఉండదని, అభివృద్ధికి అడ్డుపడటం తప్ప వారు చేసేదేమీ లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు ఆలోచించి నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

రూ.40 వేల నగదుతో పట్టుబడ్డ స్వతంత్ర అభ్యర్థి

కర్నూలు 3వ పట్టణ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

కేసు నమోదు చేసిన పోలీసులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కర్నూలు నగరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.40 వేల నగదును అధికారులు స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

కర్నూలు 3వ పట్టణ పోలీసుల వివరాల ప్రకారం... ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నగరవ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో బి.క్యాంప్ క్వార్టర్స్ ఆటో స్టాండ్ సమీపంలో 32వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఈడిగ ధర్మ అలియాస్ దర్మన్న (40, తండ్రి: ఈపీ నటరాజ్ గౌడ్, నివాసం: హౌసింగ్ బోర్డు కాలనీ)

ప్రచార కరపత్రాలు పంపిణీ చేస్తుండగా అధికారులు తనిఖీ చేశారు.

ఆ సమయంలో ఆయన వద్ద రూ.40,000 నగదు లభ్యమైంది. సదరు నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు గానీ, సరైన ఆధారాలు గానీ చూపించకపోవడంతో అధికారులు ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 3 టౌన్ పోలీసులు క్రైమ్ నెం. 290/2026, సెక్షన్లు 223, 173 దీఛీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి నగదు, మద్యం పంపిణీ చేసినా, అనుమతి లేకుండా ప్రచారం చేపట్టినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నిరంతరం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

-కర్నూలులో ఘనంగా పోలీసుల క్యాండిల్ ర్యాలీ

-కొండారెడ్డి బురుజు నుంచి డీపీవో వరకు కొనసాగిన ప్రదర్శన

-పాల్గొన్న పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సమాజ రక్షణ, దేశ భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని పోలీసు అధికారులు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నగరంలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. చారిత్రక కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం మీదుగా జిల్లా పోలీసు కార్యాలయం (డీపీవో) ప్రాంగణంలోని అమరవీరుల స్థూపం వరకు సాగింది. పోలీసు అధికారులు, సిబ్బంది చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని అమరుల త్యాగాలను స్మరిస్తూ ముందుకు సాగారు.

అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలోని

అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన జవాన్ల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికిచ్చే నిజమైన నివాళి అని అధికారులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఏపీఎస్పీ రెండో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, డీఎస్పీలు భాషా, ప్రసాద్, సీఐలు శ్రీధర్, మన్సురుద్దీన్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలతో పాటు స్పెషల్ పార్టీ, ఏఆర్, రెండో బెటాలియన్ పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాక్షి విలేఖరి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి- ఏపీడబ్ల్యూజేఎఫ్

బనగానపల్లె ,అక్టోబర్ 30, పల్లెవెలుగు ఆత్మకూరు సాక్షి రూరల్ విలేఖరి సుబ్బారెడ్డి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జి మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిలు డిమాండ్ చేశారు. శు క్రవారం బనగానపల్లె పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు సాక్షి రూరల్ విలేకరి సుబ్బారెడ్డి పై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏవో మంజీర్ హుస్సేన్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షి విలేకరిపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.విలేఖరి పై దాడి చేయడం హేయమైన

చర్య అని ఏదైనా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. భౌతిక దాడులకు పాల్పడం సమంజసం కాదన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు జిల్లా స్థాయిలలో హైపర్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని పోలీసులు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని జర్నలిస్టులపై దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం రామచంద్రా రెడ్డి, ఏపీబీజేఎ జిల్లా ఉపాధ్యక్షులు షాషావలి, బనగానపల్లె మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, నాయకులు మనోహర్ , పల్లె సాక్షి మహబూబ్ బాషా, బాలయ్య, సీమ రత్నం బి .సాదక్ భాష, జనగలం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

వివాహ కార్యక్రమం నకు హాజరయిన వైస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకుడు చల్లా విగ్నేశ్వర రెడ్డి

బనగానపల్లె,అక్టోబర్ 30,పల్లెవెలుగు నంద్యాల జిల్లా అవుకు గ్రామానికి చెందిన బశెట్టి శివ రాముడు ఆహ్వానం మేరకు ఈ రోజు (30-10-2026) బనగానపల్లె టౌన్ లోని



ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న ఆయన కుమారుడు చంద్రకాంత్ - లక్ష్మీ మనీష ల వివాహానికి హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపిన వై యస్ ఆర్ సీపీ సీనియర్ నాయకులు అవుకు గ్రామ మాజీ ఉప సర్పంచ్ గౌ. శ్రీ చల్లా రఘునాథ్ రెడ్డి ,వై యస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, వై యస్ ఆర్ సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , వై యస్ ఆర్ సీపీ యువ నాయకులు గౌ. శ్రీ చల్లా సాయి చరణ్ రెడ్డి...

ఘనంగా 'రన్ ఫర్ యూనిటీ'.. జెండా ఊపి ప్రారంభించిన ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (రాష్ట్రీయ ఏక్తా దివాస్), పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా కర్నూలు నగరంలో

జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం 'రన్ ఫర్ యూనిటీ' (జాతీయ సమైక్యత పరుగు) ఘనంగా జరిగింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ పరుగు చారిత్రక కొండారెడ్డి బురుజు సమీపం నుంచి ప్రారంభమై, కంట్రోల్ రూమ్ మీదుగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. దేశ సమైక్యత, సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడటంలో ప్రతి పౌరుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, సమాజ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ 2వ బెటాలియన్ డీఎస్పీ భాషా, ఆర్ఐ పోతల రాజుతో పాటు ఆర్ఎస్ఐలు, ఏఆర్ పోలీసులు, ఏపీఎస్పీ బెటాలియన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, పెద్ద సంఖ్యలో ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభం సాటిగా మార్చుకోవాలి

బనగానపల్లె , అక్టోబర్ 30, పల్లెవెలుగు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలనిఏపీ సీఎన్ఎఫ్ నంద్యాల డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో ఖేత్ బచావో అభియాన్ ద్వారా నేల ఆరోగ్య పరిరక్షపై రైతులకు సీనియర్ సైంటిస్ట్ , ఇన్చార్జి యూనిట్ హెడ్ రమణయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఖేత్ బచావో అభియాన్' కింద నేల ఆరోగ్య పరిరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంటూనే వ్యవసాయ పెట్టుబడి ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. సీనియర్ శాస్త్రవేత్త రమణయ్య మాట్లాడుతూ అతిగా రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం నేల సారాన్ని క్షీణింపజేస్తున్నాయన్నారు. భూసారాన్ని పరీక్షల ఆధారంగా నిర్వహించడం, సేంద్రీయ ఎరువులు, జీవ ఎరువులు, సమతుల్య పోషక నిర్వహణ ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. 'ఆరోగ్యకరమైన నేల, ఆరోగ్యకరమైన పంటలు, సుసంపన్న రైతు' అనే అంశంపై దేశవ్యాప్తంగా ఖేత్ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు పచ్చిరొట్ట పైర్ల సాగు, పంట మార్పిడి, పశువుల ఎరువు వాడకం పాటించాలని, పంట వ్యర్థాలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని సూచించారు. దీనివల్ల నేలలో సేంద్రీయ కర్బనం పెరిగి, నీటి నిలువ సామర్థ్యం మెరుగవుతుందని, దీర్ఘకాలంలో దిగుబడి స్థిరపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కేవీకే అడ్మినిస్ట్రేషన్ అధికారి సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవిగౌడ్, లక్ష్మిప్రియ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరయిన బీసీ ఇందిరా రెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 30,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం అవుకు గ్రామంలోని కుమ్మరిదిడ్డి వీధికి చెందిన శ్రీమతి బశెట్టి రమణమ్మ మరియు శివరాముడు దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

వైసీపీ నాయకునికి మాతృవియోగం నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె, అక్టోబర్ 30, పల్లెవెలుగు మండలంలోని క్రైప గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గద్దల మధు తల్లి గద్దల నారాయణమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందారు. గద్దల నారాయణమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట గ్రామ వైసిపి నాయకులు సాదుల మురళీమోహన్ రెడ్డి , సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిసి జెఆర్ వెల్ వేర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం

బనగానపల్లె , అక్టోబర్ 30, పల్లెవెలుగు పట్టణంలోని గుర్రెడ్డి కాలనీకి చెందిన అమీర్ భాష కారు ప్రమాదంలో గాయపడంతో టిడిపి నియోజకవర్గ నాయకురాలు బిసి ఇందిరా రెడ్డి బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అమీర్ భాష కారు ప్రమాదంలో గాయపడంతో వైద్య ఖర్చుల నిమిత్తం 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, కార్మికుల సంక్షేమానికి బీసీ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

విశ్రాంత ఎంపీడీఓ సతీమణి మృతి కీ నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 30,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణం కొండపేట కాలనీ లో నివాసం ఉంటున్న విశ్రాంత ఎంపీడీవో శివరామయ్య సతీమణి విశ్రాంత ఉపాధ్యాయురాలు రాజేశ్వరి నంద్యాల ఉదయానంద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమం లో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,లాయర్ రాజగోపాల్ రెడ్డి,సూర కిషోర్,నీలి శ్రీనివాసులు.రామచంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలి: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో పట్టణ స్థానిక సంస్థల రెండో

సాధారణ ఎన్నికలు--2026 నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా డ్రై డేస్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏపీ ఎక్సైజ్ చట్టం--1968లోని సెక్షన్ 20 ప్రకారం ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. పోలింగ్ సమయంలో 2026 నవంబర్ 1వ తేదీన జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుంది. ఈ నిబంధన నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ మున్సిపాలిటీల పరిధిలో అమలవుతుంది. ఓట్ల లెక్కింపు సందర్భంగా: 2026 నవంబర్ 3వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అదే రోజు అర్ధరాత్రి 12 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుంది. ఈ నిబంధన బేతంచెర్ల నగర పంచాయతీ పరిధితో పాటు దాని చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిలో అమలులో ఉంటుంది.

డ్రై డేస్ సమయంలో సంబంధిత ప్రాంతాల్లో మద్యం విక్రయించే అన్ని దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉత్తర్వులను సంబంధిత లైసెన్సుదారులకు పోలీస్ స్టేషన్ల ద్వారా అందజేసి, అమలును పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

చిన్న యరసాల అభివృద్ధే లక్ష్యం.. స్వతంత్ర అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డి పోటీ!

'విండో ఏసీ' గుర్తుపై ఓటేసి గెలిపించండి..

గ్రామ ప్రజలకు అభ్యర్థి విజ్ఞప్తి

పోరుమామిళ్ల, అక్టోబర్ 30 (పల్లె వెలుగు):చిన్న



యరసాల గ్రామ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలనే సంకల్పంతో పాలకొలను హర్షవర్ధన్ రెడ్డి స్వతంత్ర పీూజ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. నిరుపేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

సొంత ఊరిపై మమకారం.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం

జీవనోపాధి నిమిత్తం రామిరెడ్డికుంట ప్రాంతానికి వెళ్లినప్పటికీ, పాలకొలను హర్షవర్ధన్ రెడ్డి కుటుంబానికి చిన్న యరసాల గ్రామంతో విడదీయలేని అనుబంధం ఉంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు సొంత గ్రామంపై ఉన్న మమకారం ఆయనను ప్రజాసేవ వైపు నడిపించింది. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేయాలనే ఆశయంతో ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు.

ప్రజల ఆశీస్సులే నా బలం.. మద్దతే నా ధైర్యం

చిన్న యరసాల గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణ తనకు కొండంత బలమని హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

నవంబర్ 5న 'విండో ఏసీ' గుర్తుకు ఓటేయండి

రాబోయే నవంబర్ 5, 2026న జరగనున్న ఎన్నికల్లో చిన్న యరసాల గ్రామ ఓటర్లు తమ అమూల్యమైన ఓటును 'విండో ఏసీ' గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలకొలను హర్షవర్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజలందరూ తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజల సహకారంతో చిన్న యరసాల గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రైల్వే లైన్ వల్ల స్థలం కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా చూస్తా: మంత్రి టీజీ భరత్

.. ఇందిరాగాంధీ నగర్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని 59వ వార్డు ఇందిరాగాంధీ నగర్‌లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కర్నూలులో కొత్త రైల్వే లైన్ నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోతున్నామని స్థానికులు మంత్రికి తెలిపారు. తమకు తగిన పరిహారం అందేలా అండగా నిలవాలని కోరారు. దీనిపై మంత్రి టీజీ భరత్ స్పందిస్తూ.. రైల్వే లైన్ కోసం స్థలాలు కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో ఇతర ప్రాంతాల్లో రైల్వే లైన్ల నిర్మాణం సందర్భంగా ఎక్కడ మెరుగైన పరిహారం అందిస్తున్నారో, అదే విధంగా కర్నూలులోనూ బాధితులకు తగిన పరిహారం అందేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం సంబంధిత కేంద్ర మంత్రితో కూడా చర్చిస్తానని వెల్లడించారు. కర్నూలు నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గత వైసీపీ పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు ఎంతో తేడా ఉందని, అభివృద్ధి విషయంలో తాము వంద శాతం మెరుగైన పనితీరు కనబరుస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కర్నూలు నగర అభివృద్ధి కొనసాగాలంటే కూటమి మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష ను, కార్పొరేటర్ అభ్యర్థి వరలక్ష్మి ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

48వ వార్డులో జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం

కూటమి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి: కమ్మరి పార్వతమ్మ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు

నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు మండలం పరిధిలోని 48వ వార్డులో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించింది. పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ ప్రచార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

నాగులకట్ట ఆఫీస్ నుంచి ప్రారంభమైన ప్రచార ర్యాలీ లెప్రసీ కాలనీ మీదుగా ఆదర్శనగర్ వరకు కొనసాగింది. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లభిస్తున్న ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 'చెప్పాం... చేస్తున్నాం... చేస్తూనే ఉంటాం' అన్న నినాదంతో ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తోందని నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. కర్నూలు నగర సమగ్ర ప్రగతి కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమన్నారు. కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూష, 48వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సుతారు రాఘవేంద్ర, 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి బి. శివపార్వతిలను సైకిల్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ షేక్ ముంతాజ్, 48వ వార్డు ఇన్‌ఛార్జ్ నాగేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీవాణి ఇమ్మానియేల్, ఎన్టీఆర్ నగర్ సోమన్న, గాంధీ, నూర్ అహ్మద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరు సాక్షి విలేఖరి సుబ్బారెడ్డిపై దాడి చేసిన కఠినంగా శిక్షించాలి-ఏపీడబ్ల్యూజేఎఫ్

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 30

నంద్యాల జిల్లా సాక్షి ఆత్మకూరు రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డిపై హత్యాయత్నం అన్యాయమని, వెంటనే అతనిపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, తాలూకా గౌరవ అధ్యక్షులు దేవేంద్ర మూర్తి, తాలూకా అధ్యక్షులు షబ్బీర్ సెక్రటరీ నాగరాజ్ నాయుడు ఉపాధ్యక్షులు ఖలీల్, శంకర్ లు సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం దాడిని నిరసిస్తూ డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇంట్లో ఉన్న అతనిపై దాడులకు తెగబడి చంపే ప్రయత్నం చేయడం ఘోరమని, కూటమి ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిజంపై దాడులు పెరిగిపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట జర్నలిస్టులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అయితే నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవకపోవడంతో అల్లరి మూకలు దాడులు చేయడం పెరిగిపోతోందన్నారు. ఆత్మకూరులో ఇంట్లో ఉన్న సాక్షి విలేఖరి సుబ్బారెడ్డిపై తెల్లవారు జామున చొరబడి చంపే ప్రయత్నం చేయడం అన్యాయన్నారు. ఈ చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. మరోవైపు జర్నలిస్టులపై దాడుల నివారణకు వెంటనే రక్షణ చట్టం తేవాలని వారు కోరారు. రాష్ట్ర స్థాయిలో హోమంత్రి డీజీపీ ఆధ్వర్యంలో.. జిల్లా స్థాయిలో ఎస్పీ ఆధ్వర్యంలో రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నాడు.. జర్నలిస్టులపై దాడుల కేసులను ఫాస్టుట్రాక్ కోర్టుల్లో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఇలియాస్ రామాచారి రాజు సోహెల్ పార్థు, రాజు, మురళి మోషే ఎర్రన్న గౌడ్ రుక్మాన్ తదితరులు పాల్గొన్నారు

ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యం జిల్లా ఎస్పీ.

- ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.

-జిల్లా సాయుధ బలగాలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ .

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో

నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు.

ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు శాఖ సమగ్ర భద్రతా ప్రణాళికను సిద్ధం చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడం, అక్రమ కార్యకలాపాలను అరికట్టడం, ఓటర్లలో భరోసా కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించింది.

ఈ సందర్భంగా నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సాయుధ బలగాల అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించి, ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధులు, ఆయుధాలను వాడవలసిన పరిస్థితులు, బాధ్యతలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.

ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మిగిలిన సాయుధ బలగాల సిబ్బందికి అవసరమైన సూచనలు అందించి, ఆయా సబ్ డివిజన్లకు విధుల నిమిత్తం పంపించారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సాయుధ బలగాల సిబ్బందికి సూచించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసు శాఖ నిరంతరం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్ ఖాదర్ భాషా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , ఏ ఆర్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజైన నవంబర్ 1న వేతనంతో కూడిన సెలవు.

దుకాణాలు, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు సెలవు తప్పనిసరి.

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు

నిర్వహించనున్న ప్రాంతాల్లోని అన్ని దుకాణాలు, సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు నవంబర్ 1వ తేదీన పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం, 1988 ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలోని దుకాణాలు, సంస్థల యజమానులు తమ ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి, కార్మికుడు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఓటుకు నోటు పంచుతూ అడ్డంగా బుక్కయ్యారు!

-కర్నూలు కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీసుల మెరుపు దాడులు

-10 కేసులు.. 30 మందిపై వేటు.. రూ. 2.50 లక్షల నగదు, ఓటర్ స్లిప్పులు సీజ్

డబ్బులు పంచుతూ పట్టుబడ్డ వైసీపీ, టీడీపీ నేతలు.. నిబంధనలు మీరిన జనసేనపై కేసు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు

నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న 'ఓటుకు నోటు' దందాపై ఖాకీలు కొరడా ఝుళిపించారు. వార్డుల్లో తాయిలాలు, నగదు పంచుతున్న ముఠాలపై కర్నూలు 4వ పట్టణ పోలీసులు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించి అడ్డంగా పట్టుకున్నారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ డబ్బులు పంచుతున్న వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, వారి అనుచరులతో సహా మొత్తం 30 మందిపై 10 కేసులు నమోదు చేశారు. వీరి నుంచి సుమారు రూ. 2.50 లక్షల నగదుతో పాటు భారీగా ఓటర్ స్లిప్పులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ విక్రమసింహ వెల్లడించారు.

పోలీసుల దాడుల్లో వెలుగుచూసిన అక్రమాలు ఇవే:

47వ వార్డు (రూ. 1.11 లక్షలు సీజ్): వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సిద్ధారెడ్డి శ్రీధర్‌రెడ్డి తరఫున వాసవీనగర్‌లో నగదు పంచుతున్న హరిప్రసాద్, భరత్‌కుమార్, మద్దిలేటిలను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి రూ. 1,11,420 నగదు, ఓటర్ స్లిప్పులను స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేశారు.

43వ వార్డు (రూ. 42 వేలు సీజ్): వైఎస్సార్‌సీపీ తరఫున జయంతి హేమంత్‌కుమార్‌రెడ్డి, సానా కృష్ణకాంత్‌లు డబ్బులు పంచుతుండగా అరెస్ట్ చేసి రూ. 42,000 నగదును సీజ్ చేశారు. దీనికి ప్రోత్సహించిన సానా శ్రీనివాసులు, సానా అనసూయలపై కూడా కేసు నమోదు చేశారు.

38వ వార్డు (రూ. 27.5 వేలు సీజ్): వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ప్రవల్లిక, ఆమె భర్త శివారెడ్డి ఆదేశాలతో డబ్బులు పంచుతున్న కురువ శ్రీనివాసులు, కరుణాకర్‌రెడ్డి, హర్షద్‌లను అరెస్ట్ చేసి రూ. 27,500 స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిపై కేసు ఫైల్ చేశారు.

47వ వార్డులో టీడీపీ నేతపై కేసు: టీడీపీ అభ్యర్థి తిరుమలేశ్వర్‌రెడ్డి సూచనలతో వాసవీనగర్‌లో ఓటర్లకు డబ్బులు పంచుతున్న శ్రీకాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి రూ. 11,000 నగదును సీజ్ చేసి, అభ్యర్థితో సహా ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

47వ వార్డు (వైసీపీ మరో కేసు): వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సిద్ధారెడ్డి శ్రీధర్‌రెడ్డి తరఫున డబ్బులు పంచుతున్న గడివేముల బ్రహ్మానందరెడ్డి, వెంకటరమణలను అరెస్ట్ చేసి రూ. 7,600 నగదు, ఓటర్ స్లిప్పులను స్వాధీనం చేసుకున్నారు.

46వ వార్డు (రూ. 12.7 వేలు సీజ్): పార్థా గ్రాండ్ హోటల్ వద్ద వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎరుకల మద్దిలేటి తరఫున డబ్బులు పంచుతున్న తరుణ్ శ్రీరామ్‌కుమార్, కేవీ నరేంద్రలను అరెస్ట్ చేసి రూ. 12,700 స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేశారు.

45వ వార్డు (రూ. 16 వేలు సీజ్): వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు సుమశ్రీ, నవీన్‌కుమార్‌రెడ్డిల సూచనలతో చెన్నమ్మ సర్కిల్ సుంకలమ్మ గుడి వద్ద ఓటర్లకు నగదు పంచుతున్న శ్రీనివాసులు, పురుషోత్తంరెడ్డిలను పట్టుకుని రూ. 16,000 నగదు సీజ్ చేశారు.

41వ వార్డు (రూ. 5.5 వేలు సీజ్): వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బోయ జల్లన్నగారి రామకృష్ణ తరఫున ముజాఫర్‌నగర్, పందిపాడు ప్రాంతాల్లో డబ్బులు పంచుతున్న షకీల్ అహ్మద్, కలీం బాషా, వెంకటరమణ, అజయ్‌కుమార్‌లను అరెస్ట్ చేసి రూ. 5,500 సీజ్ చేశారు.

59వ వార్డు (రూ. 13.4 వేలు సీజ్): వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కుమారుడు కురువ మల్లికార్జున ఆదేశాలతో నగదు పంచుతున్న జరదొడ్డి జయన్నను అరెస్ట్ చేసి రూ. 13,400 స్వాధీనం చేసుకున్నారు.

జనసేన నాయకులపై కేసు: శరీన్‌నగర్‌లో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా కళాజాతర బృందాలతో ప్రచారం నిర్వహిస్తున్న జనసేన పార్టీకి చెందిన జి.కృష్ణయ్య, వీరేశ్, రఘు, బుచ్చన్నలపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేశారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు దిగితే కటకటాలకే: సీఐ విక్రమసింహ హెచ్చరిక

ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే తమ లక్ష్యమని కర్నూలు 4వ పట్టణ సీఐ విక్రమసింహ స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఎవరు నగదు, మద్యం, తాయిలాలు పంచినా సహించేది లేదని, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గవ్యాప్తంగా నిఘా మరింత పటిష్టం చేశామని తెలిపారు.

రక్తహీనతపై ప్రత్యేక దృష్టి పెట్టండి.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య.

బద్వేల్,అక్టోబర్ 30 (పల్లె వెలుగు)గర్భవతులలో రక్తహీనతపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారు

సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని, వైద్య సిబ్బందికి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య సూచించారు. బద్వేల్ మండలం కోన సముద్రములో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది లార్వా, ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని, నిల్వ ఉన్న నీటిని పడవేయించారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది. అయోడిన్ ఉప్పు వాడకం పై వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ, గర్భవతులను వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. వారికి టీకాలు, అంగన్వాడి ద్వారా పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం ఉందని, వారు ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు కావాలని, వారికి ప్రభుత్వం మూడు విడతలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అనే నినాదంతో వైద్య సిబ్బంది పనిచేస్తుందన్నారు. దోమల నివారణకు దోమతెరలే శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు క్రిస్టఫర్, జనార్దన్ రావు, సిహెచ్ఓ వీణ, వైద్య సిబ్బంది ఓబులయ్య, కుమార్ లు ఆశాలు పాల్గొన్నారు.

గెలిపించండి గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా,,,,

-ఎంపిటీసీ అభ్యర్తులు ఇంటింటికి ప్రచారం,,,,,,

నందవరం, పల్లె వెలుగు అక్టోబర్ 30 సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి ముగతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీటీసీ అభ్యర్థులు తెలిపారు.

ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ముగతి గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి పూలచింత బండేగురుస్వామి సతీమణి అక్కమాదేవి తో కలసి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ ఆధ్వర్యంలో ముగతి ఎంపిటిసి-1 ఈడిగ నాగ రత్నమ్మ,ఎంపిటిసి -2 మాసపోగు ఈరన్న లు కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో ముందుగా శ్రీ జమ్ముల పరమేశ్వరి దేవి,శ్రీ సుంకలమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఇంటింటింకి ప్రచారం తిరిగి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందవరం మండల కన్వీనర్ కాసిం వలి, సాకార సొసైటీ బ్యాంక్ చైర్మన్ ధర్మాపురం గోపాల్,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్,గౌరెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,కాపు వీరారెడ్డి,చాకలి

రామకృష్ణ,మాజీ సర్పంచ్ బాలరాజు,వెంకటేష్ గౌడ్,నాగరాజు గౌడ్,తాయన్న,తోలు బాబు,బొచ్చు రంగన్న,కడుబూరి,సురేష్ గౌడ్,తులసి రామ్,ధనుంజయ్,అర్జున్ యాదవ్,గడ్డమీద వీరేష్,నరసింహులు,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

మహానంది, పల్లె వెలుగు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని వైసీపీ

నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం మహానంది మండలం బసాపురం, ఆంజనేయపురం, బోయలకుంట్ల మెట్టలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ఓటర్లను కలుసుకుని గాజులపల్లె-

1,2 ఎంపీటీసీ అభ్యర్థులు భూపని వెంకటరమణ, కనుమల లక్ష్మీదేవిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు గెలిపించాలని కోరారు. గాజులపల్లెలో అనేక అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టామని గుర్తు చేశారు.గ్రామ ప్రగతి కోసం వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నాయకత్వంలో గాజులపల్లెకు నిధులు తీసుకువచ్చి ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ కృషి చేసిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

వివాహ వేడుకకు హాజరైన బీసీ ఇందిరా రెడ్డి

బనగానపల్లె, అక్టోబర్ 30,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణం బీసీ గుర్రెడ్డి కాలనీకి చెందిన గోరంట్ల శకుంతల మరియు చంద్రశేఖర్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

ఘనంగా చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవం

బనగానపల్లె, అక్టోబర్ 30, పల్లెవెలుగు మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు . శుక్రవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల ఆధ్వర్యంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు

వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార జోరు,,,,,,

ఆఖరి రోజు హోరెత్తిన ప్రచారం,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 30ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారానికి చివరి రోజైన ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి నాయకత్వంలో పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది దయం 32వ వార్డు అభ్యర్థి ఎరుకుల కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి, స్థానిక ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం 41వ వార్డు తిమ్మరాజు వార్డులోనూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పార్టీ ఎన్నికల గుర్తు అయిన ఫ్యాన్ గుర్తును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు తదనంతరం 2వ వార్డు అభ్యర్థి కదిరికోట నరసన్న, 4వ వార్డు అభ్యర్థి ప్రభాకర్, 3వ వార్డు అభ్యర్థి కదిరికోట సునీల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులకు, శ్రేణులకు, అభిమానులకు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొనగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఎన్నికల ఉత్సాహం వెల్లివిరిసింది ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. రేపు (1వ తేదీ) జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఆఖరి రోజు ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపిన ఉత్సాహం, ప్రజల నుంచి లభించిన స్పందనతో ఎన్నికల ప్రచారం మరింత ఉత్సాహంగా కొనసాగిందిఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బనవాసి బసిరెడ్డి వివిధ వార్డుల అభ్యర్థులు, పట్టణ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

చైర్మన్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి విస్తృత ప్రచారం,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 30 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు పట్టణంలోని వివిద వార్డులలో మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యతనిస్తూ తాగునీరు,పారిశుధ్యం, రహదారులు,డ్రైనేజీ,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నదే తన ఆలోచనగా వివరించారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు సామాన్య ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా కృషి చేయడమే తన ప్రాధాన్యత అని చెప్పారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడంతో పాటు అన్ని వర్గాల ప్రజలను సమానంగా గౌరవిస్తూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఎమ్మిగనూరు పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం,బాధ్యతాయుతమైన పాలన,నిరంతర ప్రజాసేవ అవసరమని పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థిగా తనకు మద్దతు తెలిపి,ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడి దుర్మార్గం

- దాడి చేసిన వారితో పాటు ప్రోత్సహించిన వారినీ వెంటనే అరెస్ట్ చేయాలి

- హోళగుంద ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

కర్నూలు, అక్టోబర్ 30. పల్లె వెలుగు:లిలి నంద్యాల జిల్లా ఆత్మకూరు సాక్షి రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారితో పాటు ఈ దాడిని ప్రోత్సహించిన వారిని కూడా వెంటనే అరెస్టు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈ.ఎన్. రాజు, జాతీయ సమితి సభ్యులు ఎన్.వి. సుబ్బయ్య, కె. నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరంట్ల కొండప్ప, రాష్ట్ర సమితి సభ్యులు వై.వి. కృష్ణారెడ్డి, భాష్యం మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. సుంకన్న, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, సహాయ కార్యదర్శులు అవినాష్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. స్వగ్రామమైన నల్లకాలువలో ఇంట్లో నిద్రిస్తున్న సుబ్బారెడ్డి ఇంటి పైకి గుర్తుతెలియని వ్యక్తులు కారులో వచ్చి, కర్రలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన నిందితులతో పాటు వారిని ప్రోత్సహించిన వారిని కూడా తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

హోళగుంద ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌పై నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి:

హోళగుంద ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ నాగరాజు గౌడ్ పై పెట్టిన అక్రమకేసును వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి హోళగుంద జడ్పీటీసీ స్వతంత్ర్య అభ్యర్థి ఇంటి దగ్గర జరిగిన సంఘటనలో వీడియో లు, ఫోటో లు తీసిన రిపోర్టర్ పై పోలీసులు దురుసుగా మాట్లాడడమే కాకుండా చొక్కా పట్టుకొని జీపు లో ఎక్కించడానికి ప్రయత్నించడం తో స్థానికులు అడ్డుకున్నారని, జర్నలిస్టుగా ఫోటోలు, వీడియో లు తీసే హక్కు ఉందని, ఆయనను ఎందుకు జీపు ఎక్కిస్తున్నారని ప్రశ్నించడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారని అన్నారు. అయితే శుక్రవారం రిపోర్టర్ పై తమ విధులకు ఆటంకం కలిగించారని చెబుతూ కేసు నమోదు చేయడం విచారకరమన్నారు. జర్నలిస్టులు ఎక్కడ సంఘటన జరిగినా వెళ్ళి వార్తలు కవర్ చేస్తారని, అలాగే ఆ సంఘటన కు సంబంధించి ఫోటోలు, వీడియోలు కూడా తీసుకుంటారని చెప్పారు. ఇది విధుల ఆటంకానికి ఎలా అవుతుందని చెప్పారు. కనుక దీనిపై జిల్లా ఎస్పీ, పత్తికొండ డీఎస్పీ విచారించి జర్నలిస్టుల పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

-ఎన్నికల విధుల్లో పూర్తి అప్రమత్తత అవసరం

-సామాగ్రి పంపిణీ, స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

- ప్రతి అంశాన్ని పత్రాల్లో నమోదు చేయాలి

-బ్యాలెట్ బాక్సుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు --సమన్వయంతో ఎన్నికలను విజయవంతం చేద్దాం

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి కౌంటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల భద్రత వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో పనిచేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శుక్రవారం నగర శివారులోని అథెనా పాఠశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, సామగ్రి స్వీకరణ కేంద్రం, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం ఏర్పాటు చేసిన గదులు, ఓట్ల లెక్కింపు హాళ్లను సిబ్బందికి చూపిస్తూ విధులపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల విధులపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల

నిర్వహణలో ప్రతి అంశం కీలకమని, సామగ్రి పంపిణీ, స్వీకరణ సమయంలో జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల సామగ్రికి సంబంధించిన ప్రతి వివరాన్ని తప్పనిసరిగా పత్రాల్లో నమోదు చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే విషయంలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, నిర్దేశించిన విధివిధానాలను తూచా తప్పకుండా అనుసరించాలని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, విధులపై పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, మేనేజర్ జునైద్, కార్యదర్శి నాగరాజు, డిసిపి శబ్నం శాస్త్రీ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, క్రష్ణలత, హేమలత, నరేతదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు పట్టణంలోని 1వ, 23వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి ,,,,,,

-డి. నజీర్ అహ్మద్ గారి విస్తృత ఎన్నికల ప్రచారంలో

1వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సోమశేఖర్,,,,,

23వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉమాదేవికి మద్దతుగా,,,,,,

ప్రచారం నిర్వహించిన డి. నజీర్ అహ్మద్ ,,,,,,

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు అక్టోబర్ 30 ఎమ్మిగనూరు పట్టణంలోని 1వ, 23వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సోమశేఖర్, 23వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉమాదేవితో కలిసి ఆయా వార్డుల్లోని వీధులు, కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. అదేవిధంగా డి. నజీర్ అహ్మద్ సైతం రెండు వార్డుల్లో పర్యటించి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు సోమశేఖర్, ఉమాదేవికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రచారంలో భాగంగా అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రజలతో మాట్లాడారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి డి. నజీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ, గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో పట్టణ ప్రజల సమస్యలు, మున్సిపల్ పాలనపై తనకు అవగాహన ఉందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు కేటాయించిన సిలిండర్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని ఓటర్లను కోరారు.

అదేవిధంగా 1వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సోమశేఖర్, 23వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉమాదేవి తమ తమ వార్డుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. డి. నజీర్ అహ్మద్ గారు కూడా అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలుసుకుని వారి ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థి డి. నజీర్ అహ్మద్ గారు, 1వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సోమశేఖర్, 23వ వార్డు స్వతంత్ర వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉమాదేవి, వారి మద్దతుదారులు పాల్గొన్నారు.

బద్వేల్ 39వ వార్డులో జనసేన ప్రచార జోరు కోటవీధి--మిద్దెలపాలెం

ఇంటింటా ప్రచారం.. గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

పోరుమామిళ్ల , అక్టోబర్ 30 (పల్లె వెలుగు):

బద్వేల్ మున్సిపాలిటీలోని 39వ వార్డు ఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. మొత్తం 39 వార్డుల్లో 38 వార్డులు ఏకగ్రీవం కాగా, 39వ వార్డులో ఎన్నిక జరుగుతోంది. ఈ నేపథ్యంలో కోటవీధి--మిద్దెలపాలెం వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి హనుమంతు రామసుబ్బమ్మ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

ఇంటింటా ప్రచారం.. ఓటర్లను కలిసిన జనసేన నాయకులు

జనసేన పార్టీ అభ్యర్థి హనుమంతు రామసుబ్బమ్మకు మద్దతుగా ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ తుడుమెళ్ల మురళీకృష్ణ, బాల నరసింహులు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ శీలంశెట్టి లక్ష్మయ్య, నగిరి రమణయ్య, కోటపాటి వెంకటేష్ తదితర నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసుపై ఓటు వేసి రామసుబ్బమ్మను గెలిపించాలని కోరారు.

వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

తమ అభ్యర్థిని గెలిపిస్తే 39వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జనసేన నాయకులు తెలిపారు. వార్డులోని ప్రజా సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో టీడీపీతో ఉన్న పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

ప్రచారానికి ప్రజల స్పందన

కోటవీధి--మిద్దెలపాలెం ప్రాంతంలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని జనసేన నాయకులు వెల్లడించారు. రామసుబ్బమ్మ విజయంపై పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే, ఎన్నికల ఫలితం ఓటింగ్ అనంతరం తేలనుంది.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నంద్యాల పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్.

- ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ లక్ష్యం.

-పోలీసుల కవాతుతో ప్రజల్లో భద్రతా భరోసా ఎన్నికలపై అవగాహన.

-ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు, ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి.

-అల్లర్లు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.

-నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ .

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నంద్యాల సబ్ డివిజన్ నందు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు, ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో

భారీ పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

సుమారు 120 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ ఫ్లాగ్ మార్చ్ నంద్యాల మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమై టెక్కె పద్మావతి నగర్, శ్రీనివాస సెంటర్ మీదుగా కొనసాగి తిరిగి మార్కెట్ యార్డ్‌కు చేరుకుంది. ఈ కవాతు ద్వారా ఎన్నికల సమయంలో పోలీస్ శాఖ అప్రమత్తత, భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రజలకు భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించినా ఏమాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు, ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు
ఎ ు ా డ ు ు క న ు
వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ఏ ఎస్ పి కోరారు.

ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తామని, ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంటుందని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ తో పాటు ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి ,ఇస్మాయిల్,ఈశ్వరయ్య, అస్రార్ భాష వేణుగోపాల్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలి.

హద్దు మీరితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు.

నంద్యాల వన్‌టౌన్ సీఐ ఇస్మాయిల్ హెచ్చరిక.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 18 వార్డుల్లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని నంద్యాల వన్‌టౌన్ సీఐ ఇస్మాయిల్ కోరారు. జిల్లా ఎస్పీ సునీల్ షేరన్ ఐపీఎస్ , నంద్యాల ఏఎస్పీ సుస్మిత ఐపీఎస్ ల ఆదేశాల మేరకు నంద్యాల ఒకటో పట్టణ పోలీసులు పరిధిలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఒకటో పట్టణ సిఐ ఇస్మాయిల్ పేర్కొన్నారు

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలతో

వాగ్వాదాలకు దిగడం, గొడవలు సృష్టించడం, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభాలకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద అనుమతి ఉన్నవారు మాత్రమే నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా చేరడం, అనవసరంగా తిరగడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం సహించబోమన్నారు.

ఎన్నికల నేపథ్యంలో పోలీసుల బందోబస్తు, నిఘా కొనసాగుతుందని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించేలా వ్యవహరించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా సంబంధిత చట్టాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలి. నంద్యాల వన్‌టౌన్ పరిధిలోని 18 వార్డుల్లో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సీఐ ఇస్మాయిల్ విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రచారం గ్రాండ్ సక్సెస్,,,,,

ప్రజల నుండి విశేష స్పందన,,,,,,

నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 30 నందవరం మండలంలో మిట్టసోమాపురం గ్రామంలో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) నందవరం జడ్పీటీసీ అభ్యర్థి అక్కమాదేవి భర్త పూలచింత బండేగురుస్వామి, గురజాల పంచాయతీ, ఎంపీటీసీ అభ్యర్థి చార్లెస్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో లింగమయ్య స్వామికి పూజలు నిర్వహించి ప్రచారం చేశారు.

సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థులు ఓటర్లను వేడుకున్నారు. ప్రజల నుండి విశేష స్పందన రావడంతో కూటమి శ్రేణుల్లో జోష్ పెరిగింది.. ఈ కార్యక్రమంలో మిట్టసోమాపురం, గురజాల, రాయచోటి కూటమి నాయకులు పాల్గొన్నారు.

సంపాదకీయం...

ఆధిపత్య సంస్థలు

ఒక జాతికి సాధారణమైన ఒక జీవితవిధానం, విశ్వాసాలు, ఆచారాలు, విలువలు, భాషా సాహిత్యాలు, కళలు, సంస్కారవంతమైన సాంఘిక సంబంధాలు- ఈ అన్నిటి సమాహారమైన భౌతిక భావజాల విలక్షణతల సారం సంస్కృతి ఒక జాతికి సాధారణమైన ఒక జీవిత విధానం, విశ్వాసాలు, ఆచారాలు, విలువలు, భాషా సాహిత్యాలు, కళలు, సంస్కారవంతమైన సాంఘిక సంబంధాలు- ఈ అన్నింటి సమాహారమైన భౌతిక భావజాల విలక్షణతల సారం సంస్కృతి. అది ఎవరో ఒకరు ఏదో ఒక రోజు పనిగట్టుకొని తయారుచేసిన వస్తువు కాదు. విశాలమైన భూమి మీద భిన్న భౌగోళిక ప్రత్యేకతల మధ్య వేల లక్షల

సంవత్సరాల కాలపు సామాజిక పరిణామ దశల గుండా ప్రయాణిస్తూ మానవ సమూహాలు ఉమ్మడిగా నిర్మించుకుంటూ వచ్చినది. ఒకే ప్రపంచం ప్రాచ్య, పాశ్చాత్య, మధ్య ఆసియా, పర్షియన్ తదితర సంస్కృతుల వైవిధ్యంతో ఉన్నట్లే భారతదేశం కూడా ఉత్తర దక్షిణ సంస్కృతుల వైవిధ్యంతో, అలాగే ప్రతి రాష్ట్రం అంతర్గత ప్రాంతీయ భిన్న సంస్కృతులతో మనుగడలో ఉన్నాయి. కనుక సంస్కృతి అనేది ఏకశిలా సదృశం కాదు. కానీ సమూహ సృష్టి అయిన సంస్కృతిలోని వైవిధ్య సౌందర్యాన్ని మింగేస్తూ, తాము సంస్కృతి అనుకున్నదానినే ఏకైక, అత్యుత్తమ, అంతిమ సంస్కృతిగా నిర్ధారించి అందరినీ నయానా, భయానా ఆ గొడుగు నీడకు చేర్చే ప్రచారము, బలవంతం, దౌర్జన్యం వర్తమాన వాస్తవం. ఇది ప్రమాదకరమైనది. స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం వంటి రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక విలువలకు వ్యతిరేకమైనది.

దళితుల, ముస్లింల ఆహార సంస్కృతిని నేరంగా చూపిస్తూ చంపటం వరకు వాళ్లను శిక్షించే అధికారాన్ని వ్యక్తుల చేతుల్లో పెట్టటం దగ్గర నుంచి- సనాతన ధర్మ సంస్కృతి పరిరక్షణ పేర ఆధునిక హేతుబద్ధ ప్రశ్నలను, తర్కాన్ని తట్టుకోలేని అసహన వైపరీత్యంతో ప్రశ్నిస్తున్నవాళ్లపై అశ్లీల పదజాలంతో అంతర్జాలంలో విషం కక్కటం, ఏ పుస్తకం ప్రచురించాలో, ఏది అమ్మాలో, ఏది చదవాలో, ఎలా విమర్శించాలో, దేని గురించి ఏమి మాట్లాడాలో అన్నింటినీ నిర్దేశించటం వరకు జరుగుతున్న విధ్వంసకర కార్యక్రమాలన్నీ ఈ కోవలోనివే.

సంస్కృతీ నిర్మాతలను పక్కకు నెట్టి నిర్దేశకులుగా ఆధిపత్య శక్తులు రంగం మీదకు వచ్చిన కాలం ఇది. అయితే ఇదంతా ఈ పది పన్నెండేళ్లుగా కొట్టవచ్చినట్లు కనబడుతున్నప్పటికీ, వీటికి మూలాలు కుటుంబం, కులం, మతం, రాజ్యం వంటి ఆధిపత్య వ్యవస్థల చరిత్రలో ఉన్నాయి. ప్రాచీన మానవ సమాజం శిలాయుగాన్ని దాటి లోహయుగంలోకి వచ్చి రాతి పనిముట్ల స్థానంలో ఇనుముతో చేసిన గొడ్డళ్లు, కత్తులు, ఈటెలు, బాణాలు, నాగలి కర్రు వాడటం మొదలయ్యాక వ్యవసాయం అభివృద్ధి చెందింది. అక్కడి నుంచే సంస్కృతిని స్థిరీకరించే ఆధిపత్య వ్యవస్థలుగా పరస్పర సంబంధంలో రూపొంది స్థిరపడ్డవే కుటుంబం, కులం, మతం, రాజ్యం. మొత్తం మీద మానవ జీవన అవసరాలు, అవసరాల

నుంచి పరికరాల ఆవిష్కరణలు, ఆవిష్కరణల ఫలితంగా ఉత్పత్తుల అభివృద్ధి క్రమంలో రూపొందే సంస్కృతీ సంవిధానం ఆగిపోయి.. ఉత్పత్తి మీద అధికారమే సంస్కృతిని నిర్మించే కొత్త విధానంగా బలపడుతూ వచ్చింది. వ్యవసాయ మిగులుతో ఏర్పడిన సొంత ఆస్తిపై యాజమాన్యంతో పాటు పురుషుడికి శ్రమ చేసే బానిసలతో పాటు వంశ వారసులను కని పెంచే భార్య పైన, పిల్లలపై కూడా సంక్రమించిన యాజమాన్య పునాదిపై నిర్మించబడిన కుటుంబంలో అందరూ సమానులు కారు. పెద్దవాళ్లకు చిన్నవాళ్లు, అన్నలకు తమ్ముళ్లు, భర్తకు భార్య, తల్లిదండ్రులకు పిల్లలు విధేయులుగా ఉండాలని ఆశించే కుటుంబ సంస్కృతి నిస్సందేహంగా ప్రజాస్వామిక సంస్కృతి కాదు. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ హిందూ సమాజపు అసమానతల తీవ్ర రూపం అంటారు అంబేద్కర్. అన్నింటికన్నా పైన

అత్యున్నత స్థానంలో ఉండే కులం ఒకటైతే అన్నింటికన్నా అట్టడుగున ఉండే కులం మరొకటి. ప్రతి కింది కులమూ పై కులానికి విధేయంగా ఉండటం, విశ్వాసంగా ఉండటం లక్షణంగా చెప్పబడుతున్నప్పుడు పై మెట్టు కులానికి కింది మెట్టు కులాల మీద ఆధిపత్యం ధర్మంగా చలామణి అవుతున్నప్పుడు అందులో స్నేహానికి, సోదరత్వానికి, సమానత్వానికి తావు లేదు. ఇక చాతుర్వర్ణ వ్యవస్థకు అవతల, ఊరవతల మిగిలిపోయిన దళిత వర్ణం మొత్తంగా కులం ఒక ఆధిపత్య వ్యవస్థలో అత్యంత శోషణకు గురికావటం మనకు తెలిసిన వర్తమానమే.

కుటుంబం కుల ఆధిపత్యాన్ని నిలబెట్టే వ్యవస్థ. కులాంతర వివాహాల పట్ల వ్యతిరేకత, పరువు హత్యలు ఆ ఆధిపత్య భావం నుంచే జరుగుతున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టానికి అతీతమైన స్వయంప్రతిపత్తితో కులం చలామణిలో ఉండటం వర్తమాన విషాదం.

మనుషుల మధ్య ఉండవలసిన ప్రేమను రద్దు చేస్తూ ఆ స్థానాన్ని ద్వేషంతో నింపటమే మతం అవుతున్న పరిస్థితుల్లో అది హింసాత్మక ఆధిపత్య వ్యవస్థ కాక మరేమంటాం? కులానికి సంక్రమించిన ఈ అతీత శక్తికి ప్రాతిపదిక మతం. వ్యక్తిగత జీవితానికి పరిమితమై ఉండవలసిన మతం సామాజిక సంబంధాల నిర్దేశక శక్తి కావటం, స్వీయ మతంలో స్త్రీ పురుషులకు, భిన్న కులాల వారికి మధ్య వేర్వేరు ధర్మాలను, విధులను నిర్దేశించటం ద్వారా అసమ, అమానవ, అవమాన సంబంధాలకు కారణం కావటం చారిత్రక వాస్తవం. మనుషుల మధ్య ఉండవలసిన ప్రేమను రద్దు చేస్తూ ఆ స్థానాన్ని ద్వేషంతో నింపటమే మతం అవుతున్న పరిస్థితుల్లో అది హింసాత్మక ఆధిపత్య వ్యవస్థ కాక మరేమంటాం? కుటుంబం, కులం, మతం సామాజిక సంబంధాల్లో సంక్షోభ కారకాలు అవుతున్నప్పుడు, రాజ్యాంగం

హామీపడిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి పౌర హక్కులకు అవరోధంగా మారినప్పుడు జోక్యం చేసుకొనవలసిన రాజ్యమే కుల మత ఆధిపత్య శక్తుల కార్యక్రమాన్ని భుజాలకు ఎత్తుకున్నప్పుడు మొత్తంగా దేశంలో పునరుత్పత్తి అయ్యేది, ప్రచారంలో ఉండేది ప్రజా సంస్కృతి కాదు. ఆధిపత్య వ్యవస్థల రాజకీయ, ఆర్థిక అవసరాలకు, ప్రయోజనాలకు

అనుకూలంగా నిర్వచించబడే భావజాల సంస్కృతే సనాతన ధర్మంగా చలామణిలోకి వస్తుంది. ప్రశ్నకు, విమర్శకు అతీతంగా సర్వులకూ అనుల్లంఘనీయ శాసనం అవుతుంది. ఆధిపత్యం ఇప్పుడు ప్రజా ప్రతినిధుల్లో అధిక సంఖ్యాకుల అభిప్రాయంతో కూడా నిమిత్తం లేకుండా వ్యక్తి స్థాయిలో కేంద్రీకృతమై వాయుగుండంగా మారి వైవిధ్యభరిత ప్రజా సమూహాల సంస్కృతులను ముంచెయ్యగల ప్రమాద హెచ్చరిక అవుతున్నది. యువత ఈ ప్రమాదాన్ని గుర్తించి ఎదుర్కొనటానికి తనదైన పద్ధతుల్లో సంసిద్ధం అవుతుండటం, పైపైకి పెరుగుతున్న ఆధిపత్య అహంకార పర్వతాలను ఏదో ఒక మూల నుంచి బద్దలు కొట్టటానికి తమవైన ఆయుధాలతో ప్రయత్నపరులు కావటం ఆశావహంగా ఉంది.

ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతర రాజకీయ నాయకులు, ప్రచారకులు పట్టణాలను విడిచి వెళ్లాలి.

-హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టాలి.

-ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో నవంబర్ 1వ తేదీన

నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ప్రచార గడువు నేడు (అక్టోబర్ 30) సాయంత్రం 5 గంటలకు ముగిసిన నేపథ్యంలో స్థానికేతర రాజకీయ నాయకులు, ప్రచారకులు పట్టణాలను విడిచి వెళ్లాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, 1965లోని సెక్షన్ 343-సి ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రచార గడువు ముగిసిన వెంటనే సంబంధిత మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో ఓటర్లు కాని బయటి రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రచారకులు, మద్దతుదారులు తప్పనిసరిగా ఆ ప్రాంతాలను విడిచి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. బయటి ప్రచారకుల ఉనికిని గుర్తించేందుకు హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, కళ్యాణ మండపాలు, ఇతర వసతి కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని, కీలక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రచార గడువు ముగిసిన వెంటనే స్థానికేతర ప్రచారకులు, మద్దతుదారులు సంబంధిత పట్టణ స్థానిక సంస్థల పరిధిని విడిచి వెళ్లేలా చూడాలని కలెక్టర్ సూచించారు. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే ఎన్నికల చట్టాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

రిపోర్టర్ విధులకు ఆటంకమా? హోళగుందలో ఎస్సై తీరుపై విమర్శలు!

అర్ధరాత్రి పోలీసుల హడావుడి.. మీడియా ప్రతినిధితో వ్యవహారశైలిపై చర్చ

హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 30 హోళగుందలో అర్ధరాత్రి చోటుచేసుకున్న పోలీసుల

వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి గోవింద్ గౌడ్ కుమారుడికి నోటీసులు ఇచ్చే క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలు స్థానికంగా చర్చకు దారితీశాయి. ఈ ఘటనను కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టర్‌తో ఎస్సై దిలీప్ కుమార్ దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వార్తా సేకరణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధితో పోలీసుల వ్యవహారశైలిపై పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రజలకు సమాచారాన్ని అందించే మీడియా ప్రతినిధులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించేందుకు అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పనిలేక తిరుగుతున్నానా? ..

రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను: ఈటల రాజేందర్

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంతవరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు. పనిలేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు. ఒకవేళ తాను నిధులు తీసుకురావడంలో విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. అక్టోబర్ 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఈటల తన పాదయాత్రను ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల పరిసర గ్రామాలు, కాలనీల్లోని ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గాలి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, తక్షణమే దాన్ని తరలించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం!

-గెలిచిన 100 రోజుల్లోనే పనులు చేపడతాం.. బీసీ భవనానికి రూ.35 లక్షల ఎంపీ నిధుల సహకారం.

-ఆదోని మండలం-2లో టీడీపీ కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం-2 పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా నాగనాతనహళ్లి, నారాయణపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆదోని మండలం జెడ్పీటీసీ అభ్యర్థి కురువ శంకరమ్మకు మద్దతుగా ఆమె భర్త కోసిగి బసవరాజు, తనయుడు కే. రాఘవేంద్ర (గోల్డ్), ఎంపీపీ అభ్యర్థి సులోచనమ్మ, వేణుగోపాల రెడ్డితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ప్రచారంలో పాల్గొన్నారు.

నాగనాతనహళ్లి ఎంపీటీసీ అభ్యర్థి కురువ నరసప్ప, నారాయణపురం ఎంపీటీసీ అభ్యర్థి చంద్రశేఖర్‌లతో కలిసి నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

ప్రచారంలో భాగంగా గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను నాయకులు ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తే, ఎన్నికల అనంతరం 100 రోజుల్లోనే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా బీసీ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.35 లక్షల సహకారం అందించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంటూ ప్రజల మద్దతును కోరారు.

ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో కమ్మ రామస్వామి, మధిర భాస్కర్ రెడ్డి, చాగి మల్లికార్జున రెడ్డి, చాగి రాము, మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖర్, కారన్న, మాజీ సర్పంచ్ కారుమంచి శేక్షావలితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్షి జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి. తీవ్రంగా ఖండిస్తున్నాం.మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఆత్మకూరు రూరల్

సాక్షి జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నంద్యాల పట్టణం పద్మావతినగర్లోని వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి దాడిని ఖండించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, యువనాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి, సాక్షి జర్నలిస్ట్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీకి దాడి ఘటనపై ఫిర్యాధు చేయడం జరిగింది.

సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిజాన్ని నిర్భయంగా, సమాజంపై బాధ్యతగత జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై రాజకీయంగా దాడికి పాల్పడటం దారుణమైన చర్యలని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సాక్షి విలేకరి సుబ్బారెడ్డి ఆత్మకూరు మండలంలో టీడీపీ నేతలు ఏకగ్రీవాలు చేసేందుకు చేస్తున్న దుర్మార్గమైన, దౌర్జన్యమైన చర్యలను అడ్డుకుంటున్నానని, అభ్యర్థులకు అండగా నిలుస్తున్నాడన్న కక్షతో ఇంటిపై దాడి చేసి కర్రలతో తీవ్రగంగా కొట్టడం జరిగిందని పేర్కొన్నారు. జర్నలిస్టై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తూ న్యాయపోరాటం చేస్తామని, న్యాయ జరిగే వరకు వదిలపెట్టమని పేర్కొన్నారు. ఇటువంటి అమానుష, దుర్మార్గమైన చర్యలను సమాజం హర్షించదని, తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దేశంలో జన్ జి పోరాటాలను గుర్తు చేస్తూ ఇటువంటి దాడులు జరుగుతున్న నేపథ్యంలో జన్ జీలు ముందుకు రావాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. భలవంతంగా ఏకగ్రీవాలకు అవకాశం లేదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు తాము సహకరిస్తున్నామన్నారు. ఆత్మకూరు సీఐ, డీఎస్పీల తీరును ఈ సందర్భంగా ఖండించారు. వారు అధికార పార్టీకి చెందినట్లుగా వ్యవహరిస్తున్నారని పచ్చచొక్కాలను వేసుకున్నట్లుగా తమపై చేస్తున్న అప్రజాస్వామిక చర్యలపై ఎన్నికల కమీషన్ కు ఫిర్యాధు చేశామని, వారిని ఎన్నికల విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ జర్నలిస్ట్ సుబ్బారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. జర్నలిస్ట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను టీడీపీ చేస్తున్న దుర్మార్గాన్ని, దౌర్జన్యాలను పత్రికల్లో అనేక కథనాలను వ్రాస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ, ఎన్నికల్లో ఏకగ్రీవాలు లేకుండా ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరిగేందుకు కృషిచేస్తున్న తనపై దాడి చేయడం జరిగిందని తెలిపారు. తనపై దాడికి పాల్పడిన వారితో తప్పుడు కేసులు పెడతానని చెప్పడం దారుణంగా ఉందన్నారు.

ప్రజలు విజ్ఞతతో ఆలోచించండి

● సంత జూటూరు బహిరంగ సభలో

● ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 30: గ్రామాలలోని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను గురించి ప్రజలు బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించాలని బుడ్డా అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఎన్నో రకాలుగా అభివృద్ధి పనులు జరిగాయని బుడ్డా అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎంతోమంది పేదలకు పార్టీలకతీతంగా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా చర్చించి అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆదుకొని, అందరిని ఆదుకోవడం జరిగిందని అన్నారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి గురించి మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ పేదలకు సహాయ సహకారాలను అందజేయడం జరిగిందని అన్నారు. ప్రజా ఆశీస్సులతో భవిష్యత్తులో తులసి రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంపిక అయ్యే అవకాశాలు లేకపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని ప్రజలందరూ భావిస్తే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, మేమంతా మరింత ఉత్సాహంగా అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అవుతామని అన్నారు.

ఘర్షణలు పెట్టడమే వారి పని

గ్రామాలలో ఎన్నికలలో నామినేషన్ వేయించడం, ఘర్షణలను సృష్టించడం, తర్వాత సూట్ కేసులను సర్దుకొని వెళ్ళిపోవడమే వైఎస్ఆర్ నాయకుల పని అని జెడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి నారా లోకేష్, నాయకుల సారథ్యంతో గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయి అని అన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటారని తులసి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్తులో మనమంతా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలంటే ప్రస్తుతం ఎన్నికలలో పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులను నన్ను అందరూ అత్యధిక

మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ ప్రతి నాయకులతోనూ తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, దానిని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో జడ్పిటిసి అభ్యర్థిగా మీ ముందుకు రావడం జరిగిందని అన్నారు. మీరు నన్ను జడ్పిటిసి అభ్యర్థిగా గెలిపిస్తే ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకుంటానని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మండలంలో పోటీ చేస్తున్న 14 మంది అభ్యర్థులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వేదికపైకి పిలిపించి ప్రజలకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, క్లస్టర్లు లింగారెడ్డి మహేశ్వర్ రెడ్డి, తోపాటు జనసేన, బిజెపి పార్టీకి చెందిన నాయకులతోపాటు అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.